

ఆదాయం.. అదరహో

ముని్సపాలీ్టల ఆదాయం పెరిగింది. పన్నులు పెంచకుండా ఆదాయం పెంచుకోవాలని ముని్సపాలీ్టలను ప్రభుత్వం ఆదేశించింది. ముని్సపాలీ్టలు స్వయంగా ఆర్థిక ప్రతిపత్తిని సాధించాలని, నిధుల కోసం ప్రభుత్వం వైపు చూడకుండా వనరులు పెంచుకునే దిశగా, ఆదాయం పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఇంటింటి పన్నుల పరిశీలన చేపట్టారు. దీంతో ఇప్పటి వరకు పన్నులు వేయని ఆస్తులు, తక్కువ మొత్తంలో పన్నులు చెల్లిస్తున్న ఆస్తులను అధికారులు గుర్తించారు. ఇంటింటి సర్వేతో ఇబ్బడిముబ్బడిగా పన్నుల ఆదాయం పెరిగింది. ఇప్పటి వరకు జరిగిన సర్వే పునః పరిశీలనకు ఇతర ముని్సపాలీ్టల నుంచి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయనున్నారు. పన్నుల్లో అక్రమాలకు చెక్ పెట్టి తద్వారా ముని్సపాలీ్టల ఆదాయాలను పెంచుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

- పురాల్లో పెరిగిన ఆస్తి పన్నులు
- ఇంటింటి సర్వేలో పన్ను వేయని ఆస్తుల గుర్తింపు
- మూడు జిల్లాల్లో పెరిగిన వార్షిక ఆదాయం రూ.28.02 కోట్లు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ ఆదేశాలతో పురపాలకులు ఆదాయం పెంచుకునేందుకు ఉన్న మార్గాలపై పురపాలకులు దృష్టి సారించారు. ఈ క్రమంలో ప్రధాన ఆదాయాల్లో కీలకమైన ఆస్తి పన్నులపై దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో ఆస్తి పన్నుకు సంబంధించి సమగ్ర పరిశీలన చేపట్టారు. దీంతో ఇంటింటి సర్వే చేపట్టారు. ముని్సపాలీ్టల్లో ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. చేజారిన పన్నుల ఆదాయాలను చేజిక్కించుకుంటున్నాయి. పురాల్లో ఆస్తి పన్ను పునఃపరిశీలనకు ఇంటింటి సర్వే గడువు ఈ నెల 10న ముగిసింది. ఇప్పటికి 75 శాతం సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో సర్వేను కొనసాగించాలని ఆర్డీ హరికృష్ణ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు సర్వే చేసిన ఆస్తులకు సంబంధించి పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని ముని్సపాలీ్టల వార్షిక ఆదాయం రూ.28.02 కోట్లు పెరిగింది.

సర్వేతో అక్రమాలకు చెక్

వైసీపీ హయాంలో అధికారం అండతో ఇళ్లు.. వ్యాపార, వాణిజ్య సముదాయాలకు తక్కువగా పన్ను విధింపు జరిగినట్లు సర్వే ద్వారా అధికారులు నిర్ధారించారు. పన్ను మదింపులో గతంలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు తేలింది. పన్నుల విధానాన్ని గత టీడీపీ ప్రభుత్వం ఆన్‌లైన్ చేసింది. అయితే కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో సిబ్బంది చేతివాటం ప్రదర్శించి తప్పుడు కొలతలు నమోదు చేయడంతో పన్ను తక్కువగా నమోదైనట్లు ఇంటింటి సర్వేలో గుర్తించారు. అలాగే ఇంటి కోసం నిర్మించిన భవనాన్ని వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగించడం, పన్ను విధించిన సమయంలో ఒక అంతస్తు భవనంపై కట్టడాలు వంటివి కూడా చోటు చేసుకున్నట్లు తేలింది. ఈ అక్రమాలను సర్వేలో గుర్తించి పన్ను విధించారు. దీంతో పలు ముని్సపాలీ్టల్లో ఆదాయం గణనీయంగా పెరిగింది.

సర్వేతో పెరిగిన ఆదాయం (రూ.లక్షల్లో)

గుంటూరు జిల్లా	
గుంటూరు	460
మంగళగిరి	397
తెనాలి	84
పొన్నూరు	31
వినుకొండ	36
పల్నాడు జిల్లా	
నరసరావుపేట	89
దాచేపల్లి	7
సత్తెనపల్లి	29
పిడుగురాళ్ల	26
మాచర్ల	36
గురజాల	12
బాపట్ల జిల్లా	
బాపట్ల	87
అద్దంకి	20
చీరాల	52
రేపల్లె	35



అమరావతి నుంచే.. ఇక సీఆర్‌డీఏ పాలన



- సర్వహంగులతో సిద్ధమైన ప్రధాన కార్యాలయం
- నేడు రాయపూడిలో సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవం
- అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ
- రాజధానిలో అందుబాటులోకి ప్రభుత్వ తొలి శాశ్వత పాలనా భవనం

తుళ్లూరు, గుంటూరు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని అమరావతిలో పాలనా సౌలభ్యం కొరకు సర్వహంగులతో సిద్ధమైన సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయాన్ని సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. రాజధాని అమరావతిని ప్రతిబింబించేలా 'ఏ' అక్షరం ఎలివేషన్‌తో అత్యద్భుతంగా సీఆర్‌డీఏ కార్యాలయాన్ని నిర్మించారు. విజయవాడ కేంద్రంగా సాగిన సీఆర్‌డీఏ కార్యకలాపాలు ఇక నుంచి రాయపూడిలో నూతనంగా నిర్మించిన ప్రధాన కార్యాలయం నుంచి సాగనున్నాయి. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు దగ్గరగా అమరావతి కేంద్రంగా పరిపాలన ప్రారంభం కానున్నది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ సహా మునిసిపల్ పట్టణాభివృద్ధిశాఖ పరిధిలో పనిచేయాల్సిన అన్ని విభాగాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. రాజధాని రైతులు సమస్యలకు సంబంధించి ఇప్పటి వరకు విజయవాడ రావాల్సి వచ్చేది. ఇక మీదట తమ స్థానిక ప్రాంతంలోనే కార్యాలయం ఉండటం (మిగతా 7వ పేజీలో)




మునిసిపల్ శాఖ హెచ్‌వోడీల భవనాలలో ఓ భవనం


సీఆర్డీఏ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

నిబంధనలకు.. నీళ్లు

- పుట్టగొడుగుల్లా వాటర్‌ప్లాంట్లు
- ప్రజారోగ్యం పట్టించుకోని అధికారులు

మాచర్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వాటర్‌ప్లాంట్లు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయి. కనీస నిబంధనలు కూడా పాటించకుండా, అనుమతులు లేకుండా యథేచ్ఛగా నీటి వ్యాపారం చేస్తున్నారు. వీరిని ప్రశ్నించే అధికారే లేకుండా పోయారు. దీంతో ధనార్జనే ధ్యేయంగా నీటి వ్యాపారం సాగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాంట్లలో నీటి నాణ్యతా ప్రమాణాలను పరీక్షించే ల్యాబొరేటరీతో పాటు అనుభవజ్ఞుడైన టెక్నీషియన్ పర్యవేక్షణ తప్పనిసరి. వాటర్ క్యానుపై బీఐఎస్ లేబుల్‌తో పాటు నీరు తయారైన కేంద్రం పేరు, అందులో కలిపిన కెమికల్స్ వివరాలు పొందుపరచాలి. అయితే వీటిపై నిర్వాహకులు దృష్టిపెట్టడంలేదు. ఒక్క మాచర్ల పట్టణంలోనే 20కిపైగా వాటర్‌ప్లాంట్లు ఉన్నాయి. ఇవన్నీ అనుమతులు లేనివే. వీటి నిర్వాహకులు 20 లీటర్ల క్యానుకు రూ.20 వరకు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా కొనుగోలుదారుడు క్యాను నీటికి నెలకు రూ.600 వరకు వెచ్చిస్తున్నారు. అయినా ఆ నీరు ఎంత నాణ్యంగా ఉందంటే అనుమానమే. అపరిశుభ్రమైన క్యాన్లతోనే ఆటోల్లో వచ్చి నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. నీటిలో నిల్వ ఉండే ప్రమాదకరమైన బ్యాక్టీరియాను తొలగించే యూవీఎల్ఏఎంపీ అన్ని ప్లాంట్లలో ఏర్పాటు చేయలేదు.


వాటర్ క్యాన్లను తరలిస్తున్న ఆటో

కొండలు కనుమరుగు

- పేట్రేగుతున్న మైనింగ్ మాఫియా
- అనుమతులు లేకుండా మెటల్ క్వారీయింగ్
- ప్రభుత్వం మారినా జోరు తగ్గని అక్రమార్కులు
- పట్టీపట్టనట్లుగా అధికార యంత్రాంగం

యడ్లపాడు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మైనింగ్ మాఫియా కన్ను పడటంతో కొండలు, గుట్టలు మాయమైపోతున్నాయి. అనుమతులు, నిబంధనలకు తిలోదకాలిచ్చి భారీ యంత్రాలతో కొండలను గుల్లచేస్తున్నారు. ప్రభుత్వం మారినా మైనింగ్ అక్రమార్కుల జోరు తగ్గడంలేదు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు చెలరేగిన మైనింగ్ మాఫియా ఇప్పుడూ అదే తీరులో మైనింగ్ మాఫియా చెలరేగి పోతోంది. అధికారపార్టీకి చెందిన పలుకుబడి ఉన్న నాయకులతోపాటు వైసీపీ వారు ఈ మైనింగ్ దందాలో ఉన్నారు. మట్టి మాఫియాలో డాన్‌గా ఈ ప్రాంతంలో సుప్రసిద్ధుడైన ఓ వ్యక్తి తాజాగా మెటల్ క్వారీయింగ్ మాఫియాలోకి ప్రవేశించాడు. వంకాయలపాడు రెవెన్యూ పరిధిలో జాతీయ రహదారికి దగ్గరగా సర్వే నం.333లో మూతపడిన కొండ క్వారీలో అక్రమ మైనింగ్ చేపట్టాడు. గత ఐదు నెలలుగా పెద్ద ఎత్తున పేలుళ్లు నిర్వహిస్తూ భారీ డంపర్లతో పెద్ద పెద్ద బండరాళ్ళను క్రషర్‌కు తరలిస్తున్నాడు. టీడీపీకి చెందిన మండల నాయకుడు విశ్వనాధుని కండ్రిక పరిధిలో సెయింట్ ఆన్స్ స్కూలుకు దగ్గరగా ఉన్న కొండ క్వారీలో ఆరు నెలలుగా అక్రమ క్వారీయింగ్ నిర్వహిస్తున్నాడు. అధికారులకు సమాచారం ఉన్నా మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. యడ్లపాడు మండలంలో 37 క్వారీ లీజులు ఉండగా నాలుగు క్వారీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. విశ్వనాధుని కండ్రిక-11, ఉప్పరపాలెంలో 28 క్వారీల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయి. గతంలో మైదవోలు-3, విశ్వనాధుని కండ్రిక-1 క్వారీలకు లీజు రద్దుకాగా, వాటికి బదులుగా ఉప్పరపాలెం-3, విశ్వనాధునికండ్రిక-1 కొత్త లీజుదారులు వచ్చారు. క్వారీలకు మైనింగ్, పర్యావరణశాఖలతోపాటు, కాలుష్య నియంత్రణ మండలి నుంచి సీఎఫ్ఈ, సీఎఫ్‌వో వంటి అనుమతులు తీసుకోవాలి. రవాణాకు పర్మిట్లు ఉండాలి. కానీ అవేమీ లేకుండానే గత ఆరేళ్లుగా కొండలు, గుట్టలను యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొట్టడంతోపాటు పర్యావరణానికి నష్టం కలగచేస్తున్నారు.


వంకాయలపాడు క్వారీలో బండరాళ్లను లోడ్ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఎస్కవేటర్

తూతూమంత్రంగా విచారణ..

ఉప్పరపాలేనికి చెందిన గుంజి శ్రీనుతోపాటు మరికొందరు అక్రమ క్వారీయింగ్‌పై జూన్ 26న పీజీఆర్ఎస్ లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవో మధులత విచారణ జరిపి ఉమ్మడి సర్వే నిర్వహించాలని రెవెన్యూ మైనింగ్ అధికారులను ఆదేశించారు. అయితే తొలిరోజు అనుమతులు ఉన్న నాలుగు క్వారీలను సర్వే చేశారు. మరో రెండు రోజులపాటు మరో 5 క్వారీలను సర్వే చేశారు. మైనింగ్ అధికారులు ముఖం చాటేయడంతో సర్వే నిర్వహించడం రెవెన్యూ సిబ్బందికి తలనొప్పిగా మారింది. డ్రోన్ సర్వేకు కలెక్టర్ ఆదేశించినా మూడు నెలలుగా అధికారులు పట్టించుకోలేదు. డ్రోన్ సర్వేతో అక్రమాలు వెలుగు చూస్తే అవి తమ మెడకు ఎక్కడ చుట్టుకుంటాయనే భయంతో అధికారులే దీనికి అడ్డుపడుతున్నట్లు సమాచారం. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన యువకుడికి బెదిరింపులతోపాటు, ప్రలోభాలకు గురిచేసి ఫిర్యాదును వెనక్కు తీసుకున్నట్లు సమాచారం. ఇక అడ్డుకునే వారే లేకపోవడంతో అక్రమార్కులు తిరిగి క్వారీయింగ్ యథావిధిగా కొనసాగిస్తున్నారు.


విశ్వనాధుని కండ్రిక కొండలలో అక్రమంగా నిర్వహిస్తున్న క్వారీ

11 స్పెషల్ గ్రేడు పంచాయతీలు

- పెదకూరపాడులో నాలుగు మండల కేంద్రాలు..

క్రోసూరు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 11 మండల కేంద్రాలను ప్రభుత్వం స్పెషల్ గ్రేడు పంచాయతీలుగా గుర్తించింది. పది వేలకు పైబడి జనాభా, కోటి రూపాయల వార్షిక ఆదాయం ఉన్న పంచాయతీలను ప్రభుత్వం స్పెషల్ గ్రేడుగా ప్రకటించింది. పెదకూరపాడు నియోజకవర్గంలో బెల్లంకొండ మినహా మిగిలిన నాలుగు మండల కేంద్రాలను ప్రభుత్వం స్పెషల్ గ్రేడు పంచాయతీలుగా గుర్తించింది. 14 వేల వరకు జనాభా ఉన్న క్రోసూరు, 13 వేల వరకు జనాభా ఉన్న అచ్చంపేట, 14,500 వరకు జనాభా ఉన్న పెదకూరపాడు, 15 వేల నుంచి 20 వేల వరకు జనాభా ఉన్న ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అమరావతిని కూడా స్పెషల్ గ్రేడు పంచాయతీగా గుర్తించారు. ఈ స్పెషల్ గ్రేడుతో ఆయా పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక మొత్తంలో నిధులు రాబట్టేలా స్పెషల్ గ్రేడు పంచాయతీలను ఏర్పాటు చేశారు. ఇక్కడ సెక్రటరీలు పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారులుగా నామకరణం చేశారు.


క్రోసూరు గ్రామ పంచాయతీ కార్యాలయం

ఈ-క్రాప్ గడువు పెంపు

- నత్తనడకన పంట నమోదు
- 25 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు
- వెబ్‌ల్యాండ్‌లో భూమి మొత్తం ఈ-క్రాప్‌లోకి..

(సత్తెనపల్లి, ఆంధ్రజ్యోతి)

ఇన్‌పుట్ సబ్సిడీ మొదలు, విత్తనాల రాయితీ వరకు రైతులకు ఈ-క్రాప్ ప్రామాణికం. ఈ-క్రాప్ నమోదును పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో కేవలం సాగులోని పైర్ల నమోదుకే పరిమితమైన ప్రక్రియ తొలిసారి వెబ్‌ల్యాండ్‌లో ఉన్న భూముల వివరాలన్నీ ఈ-క్రాప్‌లో నిక్షిప్తం చేయాలని ఆదేశించింది.ఈ ప్రక్రియ పూర్తికి సెప్టెంబరు 30 వరకు తొలుత ప్రభుత్వం గడువు విధించింది. అయితే వ్యవసాయ భూమి నమోదు దాదాపుగా కొలిక్కి వచ్చినప్పటికీ, నిరుపయోగ భూముల వివరాల నిక్షిప్తం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతూఉంది. దీంతో ఈ-క్రాప్ నమోదుకు ఈ నెల 25 వరకు గడువు పొడిగిస్తూ తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇప్పటికే దాదాపు మూడున్నర నెలలు దాటింది. కానీ సాగు విస్తీర్ణం అంచనాలకు, ప్రస్తుత సాగుకు భారీ వ్యత్యాసం కనబడుతోంది. ఈ-క్రాప్ నమోదులో సిబ్బంది అలసత్వం రైతుల పాలిట శాపంగా మారుతోంది. ప్రస్తుత సాగులో ముంపు బారిన పడిన పైరులో కనీసం 15 శాతం కూడా గతంలో ఈ-క్రాప్ రికార్డుల్లో ఎక్కలేదు. అంటే వీరందరికీ అందే ఇన్‌పుట్ సబ్సిడీకి గండిపడినట్లే.

నమోదులో అనేక ప్రతిబంధకాలు..

గతంలో క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా రైతు చెప్పిన సాగు వివరాలతో ఈ-క్రాప్ నమోదును మమ అనిపించేవారు. దీని వల్ల ఏదైనా ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు పొలంలో ఉన్న పంట ఒక్కటి ఉండగా రికార్డుల్లో మరో పంట దర్శనమిచ్చేది. దీంతో రైతులకు అందాల్సిన ప్రయోజనాలు అందకుండా పోయేవి. ఇలాంటి తప్పిదాల కు ఆస్కారం లేకుండా ఈ-క్రాప్ నమోదు వంద శాతం కచ్చితత్వంతో జరగాలనేది ప్రభుత్వం ఉద్దేశంగా ఉంది. కానీ పక్కాగా వివరాల నమోదుకు క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురవుతుండడంతో ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. సిబ్బంది కొరతతో ఫీల్డ్ విజిట్ కష్టసాధ్యంగా మారింది. దీనికి తోడు వైసీపీ వది లేసి వెళ్లిన రీసర్వే తప్పులు, రైతులు అందుబాటులో లేకపోవడం, ఆన్‌లైన్‌లో భూముల వివరాలు తప్పుల తడకగా ఉండడం వంటివన్నీ ఈ-క్రాప్ నమోదుకు ప్రతిబంధకాలుగా ఉంటున్నాయి.


అమృతలూరు మండల పరిధిలో ఈ క్రాప్ నమోదు చేస్తున్న సిబ్బంది (పాత చిత్రం)

జిల్లాల వారీగా ఇలా..

బాపట్ల జిల్లాలో ఇప్పటి వరకు సాగైన విస్తీర్ణం 2,71,322 ఎకరాలు కాగా, ఈ-క్రాప్‌లో నమోదైంది 2,34,432 ఎకరాలు. జిల్లాలో మొత్తం భూముల వివరాలను 9,34,451 ఎకరాలుగా తేల్చి ఆ రికార్డులను ఏవోల లాగిన్‌లకు ప్రభుత్వం పంపించింది. మొత్తం గా చూస్తే ఇప్పటి వరకు 4,11,490 ఎకరాలు మాత్రమే ఈ-పంటలోకి ఎక్కింది.


- గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకు 2,13,687 ఎకరాలు సాగు కాగా ఇందులో 1,97,360 ఎకరా లు ఈ-క్రాప్‌లో నమోదైంది. వెబ్‌ల్యాండ్ రికార్డుల ప్రకారం 5,78,610 ఎకరాలు కాగా, 2,44,427 ఎకరాలకే ఈ-పంట పరిమితమైంది.

- పల్నాడు జిల్లాలో సాగు విస్తీర్ణం 4,23,026 ఎకరాలు. కాగా ఇందు లో ఇప్పటి వరకు 3,75,929 ఎకరాలే ఈ-పంటలోకి ఎక్కింది.

ఓపెన్ స్కూల్‌కు.. గడువు పొడిగింపు

- ప్రవేశాలకు అక్టోబరు 31 వరకు అవకాశం

నరసరావుపేట టౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశానికి అక్టోబరు 31 వరకు గడువు పొడిగించినట్లు డీఈవో ఎల్ చంద్రకళ ఆదివారం తెలిపారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులను ఇంటి నుంచే దూరవిద్యా విధానంలో పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా ప్రవేశం పొందిన వారు సెలవు రోజుల్లో నిర్వహించే పీసీపీ, ప్రాక్టికల్ తరగతులకు తప్పక హాజరు కావాలన్నారు. రెగ్యులర్ కోర్సు ద్వారా వచ్చే సరిఫికెట్లకి ఎంత విలువ ఉంటుందో ఓపెన్ స్కూల్ సర్టిపికెట్లకు కూడా అంతే విలువ ఉంటుందన్నారు. వీటి ద్వారా పొందిన సర్టిఫికెట్లతో డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందవచ్చని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీ డియట్ మధ్యలో ఆపేసిన విద్యార్థులు ఈ విధానంలో చదువు పూర్తి చేసుకునేందుకు మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. పూర్తి వివరాలకు సమీపంలోని ఏఐ సెంటర్లలో సంప్రదించాలన్నారు.



ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ - 2026

ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ - 2026 కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే, టెలికాం, డిఫెన్స్ తదితర కేంద్ర ప్రభుత్వ విభాగాల్లోని ఇంజనీరింగ్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు. ఇంజనీరింగ్ సర్వీసులో సివిల్స్ లాంటి పోస్టులు ఇవి.

ఖాళీలు 474

UPSC

విభాగాలు: సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్

విద్యార్హతలు: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ తదితర అర్హతలు ఉండాలి.

వయస్సు: 2026 జనవరి 1 నాటికి 21 నుంచి 30 సంవత్సరాల మధ్యలో ఉండాలి.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఎంపిక విధానం: స్టేజ్ - 1 ప్రిలిమినరీ పరీక్ష, స్టేజ్-2లో మెయిన్ పరీక్ష ఉంటుంది. స్టేజ్-3లో ఇంటర్వ్యూ/పర్సనాలిటీ టెస్ట్ ఉంటుంది. తరువాత మెడికల్ ఎగ్జామినేషన్ కూడా ఉంటుంది.

ప్రిలిమినరీ పరీక్ష: రెండు ఆబ్జెక్టివ్ టైప్(మల్టిపుల్ చాయిస్) తరహా ప్రశ్న పత్రాలు ఉంటాయి. ఇవి 500 మార్కులకు ఉంటాయి. ఇందులో 200 మార్కులకు పేపర్-1 ఉంటుంది. దీనిని రెండు గంటల్లో పూర్తి చేయాలి. 300 మార్కులకు పేపర్-2 ఉంటుంది. వ్యవధి మూడు గంటలు. ఇందులో కోర్ ఇంజనీరింగ్ సబ్జెక్టులపై ప్రశ్నలు ఉంటాయి. అలాగే నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

మెయిన్స్ పరీక్ష: ఇది పూర్తిగా డిస్క్రిప్టివ్ పరీక్ష. ప్రిలిమ్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన వారిలో 1:6 లేదా 1:7 మందిని మెయిన్స్‌కు పిలుస్తారు. అంటే యావరేజీగా 2844 నుంచి 3318 మందికి మెయిన్స్ రాసే అవకాశం లభించవచ్చు. ఇందులో కూడా రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపరుకు 300 మార్కులు. ఇవి పూర్తిగా ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన పేపర్లు. ఒక్కో పేపర్ వ్యవధి మూడు గంటలు.

ఇంటర్వ్యూ: చివరగా ఇంటర్వ్యూ ఉంటుంది. దీనికి 200 మార్కులు కేటాయించారు. 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలుస్తారు. దీనిలో అభ్యర్థుల ఆలోచించే తీరు, తెలివి తేటలు, నాయకత్వ లక్షణాలను పరిశీలిస్తారు.

చివరి తేదీ: 2025 అక్టోబర్ 16

ప్రిలిమినరీ పరీక్ష తేదీ: 2026 ఫిబ్రవరి 8

మెయిన్స్ పరీక్ష: 2025 జూన్ 21

వెబ్‌సైట్: https://upsconline.nic.in/

దిక్సూచి

నవోదయ విద్యాలయాల దరఖాస్తు గడువు అక్టోబర్ 21

జవహర్ నవోదయ విద్యాలయా(జేఎన్‌వీ)ల్లో 9వ, 11వ తరగతిలో ఖాళీ సీట్ల భర్తీకి(లేటర్ ఎంట్రీ)కి దరఖాస్తుల గడువు 2025 అక్టోబర్ 21. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఆధునిక విద్యను అందించడం జేఎన్‌వీల ముఖ్య ఉద్దేశం.

- దేశ వ్యాప్తంగా 653 జేఎన్‌వీలు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 15, తెలంగాణలో 9 ఉన్నాయి. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు 9 నుంచి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తారు. విద్యార్థి తను దరఖాస్తు చేయాలనుకున్న జిల్లా స్థానిక అభ్యర్థి అయి ఉండాలి. ఆయా జిల్లాల్లో 2025-26 విద్యా సంవత్సరాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఎనిమిదో తరగతి, పదో తరగతి చదువుతూ ఉండాలి.

పరీక్ష: మొత్తం 100 మార్కులకు 100 ప్రశ్నలు ఉంటాయి. రెండున్నర గంటల్లో సమాధానాలు గుర్తించాలి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీల్లో ఉంటుంది.

పరీక్ష తేదీ: 2026 ఫిబ్రవరి 7

వెబ్‌సైట్: navodaya.gov.in/nvs/en/Home1/

ఇండియన్ రైల్వేల్లో ఉద్యోగాలు

నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్)

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు 8050 ఉద్యోగాలతో నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్) సెంట్రలైజ్డ్ ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో 5000 పోస్టులు గ్రాడ్యుయేట్, 3050 పోస్టులు అండర్ గ్రాడ్యుయేట్ ఉన్నాయి. గ్రాడ్యుయేట్ పోస్టుల దరఖాస్తులు 2025 అక్టోబర్ 21 నుంచి అండర్ గ్రాడ్యుయేట్ పోస్టుల దరఖాస్తులు 2025 అక్టోబర్ 28 నుంచి ప్రారంభం అవుతాయి. గ్రాడ్యుయేట్ పోస్టుల చివరి తేదీ 2025 నవంబర్ 20, అండర్ గ్రాడ్యుయేట్ పోస్టుల చివరి తేదీ 2025 నవంబర్ 27.

- గ్రాడ్యుయేట్ స్థాయి పోస్టులలో గూడ్స్ రైలు మేనేజర్, జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్, స్టేషన్ మాస్టర్, సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్ వైజర్, ట్రాఫిక్ అసిస్టెంట్ ఉన్నాయి. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్, అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, రైళ్ల క్లర్క్ ఖాళీలు ఉన్నాయి.

వయస్సు: గ్రాడ్యుయేట్ పోస్టులకు 18 నుంచి 33, అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులకు 16-33 ఏళ్ల లోపు ఉండాలి. జోన్లు, విభాగాల వారీగా ఖాళీలతో నోటిఫికేషన్ త్వరలో వెలువడుతుంది.

జూనియర్ ఇంజనీర్, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్, కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్

భారతీయ రైల్వే 2570 పోస్టులతో మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే డివిజన్లలో ఉన్న కింద పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దరఖాస్తులను కోరుతోంది.

పోస్టులు: జూనియర్ ఇంజనీర్, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్, కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్.

(పూర్తి వివరాలతో నోటిఫికేషన్ త్వరలో వెలువడుతుంది. దీని కోసం రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌ను తరచూ చెక్ చేసుకుంటూ ఉండాలి.)


వయస్సు: అభ్యర్థుల వయస్సు 2026 జనవరి 1 నాటికి 18-33 సంవత్సరాల మధ్యలో ఉండాలి.

దరఖాస్తులు ప్రారంభం: 2025 అక్టోబర్ 30

చివరి తేదీ: 2025 నవంబర్ 30

రీజియన్లు: అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, సికింద్రాబాద్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువహటి, గోరఖ్‌పూర్, జమ్మూ అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబాయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సిలిగురి, తిరువనంతపురం.

వెబ్‌సైట్: https://rrbsecunderabad.gov.in/





ఢిల్లీ పోలీస్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగాలు

మొత్తం ఖాళీలు: 509

ఢిల్లీ పోలీస్ విభాగంలో 509 హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఆసక్తిగల స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

పోస్టు పేరు:

- హెడ్ కానిస్టేబుల్ (మినిస్టీరియల్) మేల్: **341**
- హెడ్ కానిస్టేబుల్(మినిస్టీరియల్) ఫీమేల్: **168**

వయస్సు: 2025 జూలై1 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీకి మూడేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10 ఏళ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

దరఖాస్తు ప్రక్రియ: ఆన్‌లైన్

చివరి తేదీ: 2025 అక్టోబర్ 20

పరీక్ష తేదీ: 2025 డిసెంబర్/ 2026 జనవరి

వెబ్‌సైట్: https://ssc.gov.in

జర్నలిజం కోర్సులో అడ్మిషన్లు

ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజంలో 2025-26 సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు కోరుతున్నారు. తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో అందించే ఈ కోర్సులు అభ్యర్థులు తమ ఆసక్తిని బట్టి రెగ్యులర్, కరస్పాండెన్స్ పద్ధతిలో చదవవచ్చు.

- **పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం:** కోర్సు వ్యవధి ఏడాది. కనీసం విద్యార్హత గ్రాడ్యుయేషన్
- **డిప్లొమా ఇన్ జర్నలిజం:** కోర్సు వ్యవధి ఆరు నెలలు. కనీసం విద్యార్హత గ్రాడ్యుయేషన్
- **డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం:** కోర్సు వ్యవధి ఆరు నెలలు. కనీసం విద్యార్హత గ్రాడ్యుయేషన్
- **సర్టిఫికెట్ కోర్స్ ఇన్ జర్నలిజం:** కోర్సు వ్యవధి మూడు నెలలు. కనీసం విద్యార్హత పదో తరగతి.

చివరి తేదీ: 2025 అక్టోబర్ 18

ఫోన్: 98485 12767, 7286013388

వెబ్‌సైట్: www.apcj.in

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

సెన్సార్ పూర్తి




సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నీరజ కోన తెరకెక్కించిన చిత్రం 'తెలుసు కదా' సెన్సార్ పూర్తి చేసుకొని యు/ఎ సర్టిఫికెట్ పొందింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. సిద్ధు సరసన శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా కథానాయికలుగా నటించారు. ఈనెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

మోగ్లీ రాక ఖరారు



రోషన్ కనకాల కథానాయకుడిగా సందీప్ రాజ్ తెరకెక్కిస్తోన్న 'మోగ్లీ 2025' చిత్రం విడుదల తేదీ ఖరారైంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తోన్న ఈ చిత్రం డిసెంబరు 12న విడుదల కానుంది. ఇప్పటికే నాని వాయిస్ ఓవర్‌తో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. రోషన్ సరసన సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా నటిస్తున్నారు. బండి సరోజ్ కుమార్ ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు.

అఖండ 2కు మరో ఆకర్షణ





బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'అఖండ 2: తాండవం'. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'అఖండ' చిత్రానికి ఇది కొనసాగింపు. ఎం. తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'అఖండ' చిత్రానికి బాలకృష్ణ నటనతో పాటు తమన్ నేపథ్య సంగీతం సైతం ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకొంది. ఇప్పుడు మరోసారి 'అఖండ 2' కోసం తమన్ రంగంలోకి దిగారు. ఇటీవలే ఆయన ఈ చిత్రం బ్యాగ్రౌండ్ స్కోర్‌ను ప్రారంభించారు. సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యంతో ప్రసిద్ధి చెందిన పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులు ఇద్దరూ నేపథ్య సంగీతం కోసం తమ అద్భుతమైన గాత్రంతో సంస్కృత శ్లోకాలను, వేద మంత్రాలను పఠించనున్నారని తమన్ తెలిపారు. వారితో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. ఈ చిత్రంలో సంయుక్త కథానాయిక. ఆది పినిశెట్టి విలన్ పాత్ర పోషిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలకపాత్రలో కనిపించనున్నారు.

అంచనాలు రెట్టింపు



రామ్ పోతినేని కథానాయకుడిగా మహేశ్‌బాబు పి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ బేనర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ టీజర్‌ని రిలీజ్ చేశారు. సినిమాలను, ఆంధ్ర కింగ్‌ను ఆరాధించే పాత్రలో రామ్ ఒదిగి పోయారు. రామ్ తల్లిదండ్రులుగా రావు రమేశ్, తులసి బాగా నటించారు. ఆసక్తికర సంభాషణలతో మురళీ శర్మ ఆకట్టుకున్నారు. కాగా, ఈ చిత్రంలో ఉపేంద్ర ఆన్ స్క్రీన్ సూపర్ హీరోగా కనిపించనున్నారు. మొత్తానికి టీజర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.

శ్రీకాంత్ అయ్యంగార్ క్షమాపణలు




మహాత్మా గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నటుడు శ్రీకాంత్ అయ్యంగార్.. ఆదివారం సోషల్‌మీడియా వేదికగా క్షమాపణలు తెలిపారు. ఇటీవల నేను చేసిన కొన్ని వ్యాఖ్యలు మీ మనోభావాలను దెబ్బతీశాయి. అది నా ఉద్దేశం కాదు. మిమ్మల్ని బాధపెట్టినందుకు క్షమాపణలు. అలాగే, మన దేశానికి స్వాతంత్ర్యం అందించడం కోసం పాటుపడిన మహావీరులందరికి మనస్ఫూర్తిగా క్షమాపణలు తెలియజేస్తున్నాను. జై హింద్ అని పేర్కొన్నారు.

శ్రీకాంత్‌పై 'మా'లో ఫిర్యాదు

మహాత్మా గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు శ్రీకాంత్ అయ్యంగార్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇటీవలె సైబర్ సెల్ పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన సంగతి తెలిసిందే. ఆదివారం ఆయన మా (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) అధ్యక్షుడు మంచు విష్ణుకు శ్రీకాంత్‌పై ఫిర్యాదు చేశారు. 'భావ ప్రకటన స్వేచ్ఛ అనేది అందరికీ ఈ కాలంలో ఓ ఫ్యాషన్‌గా మారిపోయింది. 'మా' క్రమశిక్షణ కమిటీలో చర్చించి చర్యలు తీసుకుంటాం' అని 'మా' జనరల్ సెక్రటరీ శివబాలాజీ అన్నారు.

అట్టహాసంగా ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రదానోత్సవం

గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. 'లాపతా లేడీస్' ఉత్తమ చిత్రంగా పురస్కారం అందుకుంది. అత్యధికంగా 13 అవార్డులు దక్కించుకుని సత్తా చాటింది. ఆ సినిమాను తెరకెక్కించిన కిరణ్‌రావు ఉత్తమ దర్శకురాలుగా అవార్డును స్వీకరించారు. 'చందు ఛాంపియన్' చిత్రానికి కార్తిక్ ఆర్యన్, 'ఐ వాంట్ టూ టాక్' చిత్రానికి గాను అభిషేక్ బచ్చన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. 'జిగ్రా' సినిమాకు గాను ఉత్తమ నటిగా ఆలియా భట్ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి షారుక్ ఖాన్, కరణ్ జోహార్, మనీష్ పాల్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. 17 ఏళ్ల తర్వాత షారుక్ ఈ వేడుకకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం విశేషం. కాజోల్‌తో కలసి స్టెప్పులేసి అందర్నీ ఆకట్టుకున్నారు. తన ప్రదర్శనతో జీనత్ అమన్‌కు నివాళినిచ్చారు కృతిసనన్.





షారుక్ ఖాన్, కాజోల్



నితాన్షీ గోయెల్



ప్రతిభ

అవార్డులు అందుకున్న మరికొందరి వివరాలు

- **ఉత్తమ నటుడు (క్రిటిక్స్ ఛాయిస్):** రాజ్‌కుమార్ రావు (శ్రీకాంత్)
- **ఉత్తమ నటి (క్రిటిక్స్ ఛాయిస్):** ప్రతిభ (లాపతా లేడీస్)
- **ఉత్తమ సహాయ నటుడు (క్రిటిక్స్ ఛాయిస్):** రవి కిషన్ (లాపతా లేడీస్)
- **ఉత్తమ సహాయ నటి (క్రిటిక్స్ ఛాయిస్):** ఛాయా కదమ్ (లాపతా లేడీస్)
- **ఉత్తమ చిత్రం:** ఐ వాంట్ టూ టాక్ (సూజిత్ సర్కార్)
- **ఉత్తమ పరిచయ నటుడు:** లక్ష్య (కిల్)
- **ఉత్తమ పరిచయ నటి:** నితాన్షీ గోయెల్ (లాపతా లేడీస్)
- **ఉత్తమ స్క్రీన్‌ప్లే:** నేహా దేశాయ్ (లాపతా లేడీస్)
- **ఉత్తమ కథ:** ఆదిత్య ధర్, మోనాల్ థాక్కర్ (ఆర్టికల్ 370)



ఆలియ భట్

నటి డయాన్ కీటన్ కన్నుమూత



ఆస్కార్ విజేత, హాలీవుడ్ దిగ్గజ నటి డయాన్ కీటన్(79) కన్నుమూశారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం తుదిశ్వాస విడిచారు. దాదాపు ఐదు దశాబ్దాలు తన నట జీవితాన్ని కొనసాగించిన ఆమె హాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆమె నటించిన 'అనీ హాల్' సినిమాకు ఉత్తమ నటిగా ఆస్కార్ అవార్డును అందుకున్నారు. 'ది గాడ్‌ఫాదర్' సిరీస్ ఆమెకు గ్లోబల్ స్టార్‌డమ్‌ని తెచ్చిపెట్టింది. డయాన్ ధరించిన ప్రత్యేకమైన సూట్లు, టోపీలు ఫ్యాషన్ ప్రపంచంలో ఓ కొత్త ఒరవడిని సృష్టించాయి.

ఆలోచింపజేసే చిత్రం



రోహిణి హట్టంగడి, రోహిణి ముల్లేటి, సముద్రఖని, హిమాంశు పోపూరి, సౌమ్య, అనన్య నన్నపనేని ప్రధాన పాత్రధారులుగా అక్కినేని కుటుంబరావు తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఒక మంచి ప్రేమ కథ'. హిమాంశు పోపూరి నిర్మాత. ఈ మూవీకి కథ, మాటలు, పాటల్ని ఓల్గా అందించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ విడుదల వేడుకను హైదరాబాద్‌లో నిర్వహించారు. చిత్ర దర్శకుడు అక్కినేని కుటుంబరావు మాట్లాడుతూ 'కోట్లు సంపాదించేందుకు పరుగులు పెడుతున్నారు. కానీ తల్లిదండ్రుల్ని పట్టించుకోవడం లేదు. అందరిలోనూ ఆలోచనను రేకెత్తించేలా ఈ సినిమాను తెరకెక్కించాను. ఎక్కడా బోర్ కొట్టించకుండా నవ్విస్తూ, ఏడ్పించేలా సినిమా తీశాను' అని అన్నారు. రచయిత్రి ఓల్గా మాట్లాడుతూ 'పెద్దవాళ్లందరూ కలిసి నటించిన చిత్రమే అయినా ఇది యువతరానికి సంబంధించిన కథ' అని చెప్పారు. నిర్మాత హిమాంశు పోపూరి మాట్లాడుతూ 'సినిమా అద్భుతంగా వచ్చింది. ప్రతీ ఒక్కరికి నచ్చుతుంది' అని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నటి రోహిణి హట్టంగడి, నటి రోహిణి ముల్లేటి తదితరులు పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షకుడి కథ



మాస్టర్ మహేంద్రన్, అంబికావాణి ప్రధాన పాత్రధారులుగా వైకుంఠ్ బోను తెరకెక్కిస్తోన్న చిత్రం 'వసుదేవసుతం'. రెయిన్‌బో సినిమాస్ బేనర్‌పై ధనలక్ష్మి బాదర్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టీజర్‌ని కథానాయకుడు సత్యదేవ్ ఆవిష్కరించారు. 'ఈ కథ.. ధర్మానికి అడ్డొస్తే..మేనమామ అయినా, లక్షల బంధుగణమైనా, ఎదురుగా కోట్ల సాయుధులే ఉన్నా...ధర్మ హింస తథైవచ అన్న శ్రీకృష్ణుడిదే కాదు. ధర్మాన్ని కాపాడేందుకు ఎంతటి మారణహోమానికైనా ఎదురెళ్లే ఓ యువకుడిది ' అనే శక్తిమంతమైన సంభాషణలతో ప్రారంభమైన టీజర్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రానికి డీఓపీ : జిజ్జు సన్నీ, సంగీతం: మణిశర్మ.

క్యూఆర్ కోడ్ స్కాన్‌తో సమగ్ర సమాచారం

● పర్యాటకుల కోసం అమరావతి మ్యూజియంలో ప్రత్యేక ఏర్పాట్లు
● మూడు భాషలలో సమాచారం లభ్యమయ్యేలా రూపకల్పన


శిల్ప కళాఖండం దిగువున ఉన్న క్యూఆర్ కోడ్

అమరావతి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పర్యాటక కేంద్రం అమరావతిలోని కేంద్ర పురావస్తు ప్రదర్శనశాలలో మహాచైత్యానికి సంబంధించిన శిల్పాలు, తవ్వకాలలో బయల్పడిన ఆహార, అలంకరణ వస్తువులు ప్రత్యేక గ్యాలరీలలో ఉన్నాయి. మ్యూజియం సందర్శించిన పర్యాటకులకు శిల్పాల చారిత్రక నేపథ్యం, వాటి ప్రాముఖ్యత, సమాచారం తెలియజేసేందుకు గతంలో గైడ్‌లు ఉండేవారు. ప్రస్తుతం వారు అందుబాటులో లేకపోవడంతో దానికి ప్రత్యామ్నాయంగా కేంద్ర పురావస్తుశాఖ ప్రయోగాత్మకంగా 50 శిల్పాలకు క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటుచేసింది. పురావస్తు ప్రదర్శన శాలలో 150 శిల్పాలు ఉండగా మిగిలిన వాటికి రానున్న రోజులలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని ప్రదర్శనశాల సూపరింటెండెంట్ సూర్యప్రకాశ్ తెలిపారు. క్యూఆర్ కోడ్ ఉన్న శిల్పం వద్ద సెల్‌ఫోన్‌తో స్కాన్‌చేస్తే మూడు భాషలలో దాని గురించిన సమాచారం లభ్యమవుతుందని, దీంతో పర్యాటకులకు సమగ్ర సమాచారం అందనుందని పేర్కొన్నారు.

రైలు కింద పడి యువకుడి మృతి

పెదకూరపాడు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు రైలు కింద పడి పెదకూరపాడుకు చెందిన ఆరుద్ర శివకృష్ణ (26) అనే యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన పెదకూరపాడు రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం జరిగింది. మృతదేహాన్ని సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, గుంటూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పౌరాణిక పద్య నాటకం తెలుగుజాతి సంపద

● తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గోపాలకృష్ణ


ప్రసంగిస్తున్న తెలుగు నాటక అకాడమీ చైర్మన్ డాక్టర్ గుమ్మడి గోపాలకృష్ణ

నరసరావుపేట కల్చరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పౌరాణిక పద్యనాటకం తెలుగుజాతి వారసత్వ సంపదని తెలుగు నాటక అకాడమీ చైర్మన్ డాక్టర్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. శనివారం నరసరావుపేట భువనచంద్ర టౌన్‌హాల్‌లో జరిగిన నెలవారీ సాంస్కృతిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, నరసరావుపేటలో భువనచంద్ర టౌన్‌హాల్‌ను నిర్మించి, నెలవారీ కార్యక్రమాలలో భాగంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహించిన మహనీయుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ అని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత కమిటీ నెలవారీ కార్యక్రమాలను పునరుద్ధరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవా డ అరవిందబాబు ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలు జరుగుతాయని గోపాలకృష్ణ ఆ శాభావాన్ని వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ, దివంగత డాక్టర్ కోడెల ఆశయాలను కొనసాగిస్తూ నెలవారీ కార్యక్రమాలు నిర్వహించేలా కృషి చేస్తానన్నారు. నరసరావుపేట కళలకు పుట్టినిల్లు వంటిదని, ఎందరో కవులు, కళాకారులు ఇక్కడ జన్మించి నాటక రంగంలో, సినిమా రంగంలో రాణించారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన భూకైలాస్ పౌరాణిక పద్య నాటకం ప్రేక్షకులను అలరించింది. సభకు టౌన్‌హాల్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకట్రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయ గుప్తా, రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాకీ మీడియా అధినేత నల్లపాటి రామచంద్రప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ, సంరక్ష సొసైటీ వ్యవస్థాపకుడు బీఆర్ సుశీల్ కుమార్, రంగస్థలి మాజీ అధ్యక్షుడు కిలారు వెంకట్రావు, సెక్రటరీ నల్లపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నేపాల్ యువకుల దుర్మరణం


మనోజ్ బిస్తా (ఫైల్)

మంగళగిరి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణ పరిధిలో జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నేపాల్‌కు చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. గుంటూరు జిల్లా పెదకాకాని సమీపంలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఏడాది కాలం నుంచి నేపాల్‌కు చెందిన మనోజ్ బిస్తా (26), రాకేశ్ (34) పనిచేస్తున్నారు. భ్రమరాంబపురం కాలనీలో ఓ రూము అద్దెకు తీసుకుని ప్రతిరోజు విధులకు వెళుతుంటారు. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి 12 గంటలకు వారి విధులను ముగించుకుని యాజమాని వద్ద నుంచి స్కూటీ తీసుకుని వెళ్లారు. తిరిగి వెళ్లే క్రమంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు నాలుగున్నర గంటల సమయంలో జాతీయ రహదారిపై విజయవాడ వైపు వెళుతుండగా మంగళగిరి వద్ద వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. బైకుపై ఉన్న ఇద్దరు యువకులు రోడ్డు మధ్యలో పడిపోయారు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఓ బస్సు వారిపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి

● ఏపి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ


రాయపాటి శైలజను సత్కరిస్తున్న నూతక్కి రామకృష్ణ ప్రసాద్ దంపతులు, కమ్మ జన సేవా సమితి సభ్యులు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలని ఏపి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. గుంటూరులోని కమ్మ బాలికల వసతి గృహంలో ఆదివారం 23వ తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి కమ్మజనసేవ సమితి అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి అధ్యక్షత వహించారు. సమావేశంలో రాయపాటి శైలజ మాట్లాడుతూ, విద్యార్థులు ఇతర విషయాలపై ఆకర్షితులు గాకుండా చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ, 2వేలమందికి వసతి కల్పించేందుకు నిర్మిస్తున్న నూతన భవనానికి ప్రవాసాంధ్రుడు నూతక్కి రామకృష్ణ ప్రసాద్ అందిస్తున్న ఆర్థిక చేయూత అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపిటిఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం, ఎన్ఆర్ఐ విద్యాసంస్థల ఈడీ తిలక్, కమ్మ జనోద్ధారక స్ఫూర్తిప్రదాత చల్లా రాజేంద్రప్రసాద్, నూతక్కి రామకృష్ణ ప్రసాద్, భారతీయం సత్యవాణి, బౌద్ధమత తత్త్వవేత్త డాక్టర్ మల్లెంపాటి సాంబశివరావు, కేఐసిసి అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు, నూతక్కి సీతా మహాలక్ష్మి, కోవెలమూడి సాంబశివరావు, చుక్కపల్లి రమేశ్, మాదల రత్నగిరిబాబు, రావెల సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. అనంతరం గంగూరి బాబురావు ఉపకార వేతనాల నిధికి రూ.20లక్షల చెక్కును అందజేశారు.

అమరావతి నుంచే.. ఇక సీఆర్‌డీఏ పాలన

(5వ పేజీ తరువాయి)

వల్ల వారికి సౌకర్యంగా మారింది.

అమరావతి చరిత్రలో తొలిస్థానం

పదకొండేళ్ల నిరీక్షణకు తెరవేస్తూ నిర్మితమైన తొలి శాశ్వత పరిపాలనా భవనంగా సీఆర్డీఏ కార్యాలయం రాజధాని అమరావతి చరిత్రలో స్థానం సంపాదించుకుంది. ప్రజా రాజధానిలో పాలనా సౌలభ్యంకొరకు సీఆర్‌డీఏ, మున్సిపల్, మెప్మా, రెరా తదితర అన్ని విభాగాలు ఓకేప్రాంతంలో సరికొత్త హంగులతో ఈ భవనాన్ని నిర్మించారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు దగ్గరగా ఏర్పాటైన ఈ కార్యాలయంతో వారిలో చెప్పలేని ఆనందాన్ని నింపుతోంది. కాగా ఆదివారం మంత్రి నారాయణ సీఆర్‌డీఏ కార్యాలయ ప్రాంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులతో మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు.

కార్యాలయ వివరాలు..

ఈ-3 ఎన్-11రోడ్ల జంక్షన్ దగ్గర రాయపూడిలో 4.32ఎకరాల విస్తీర్ణంలో జీప్లస్+7విధానంలో సీఆర్‌డీఏ ప్రధానకార్యాలయం నిర్మించారు.

గ్రౌండ్ ఫ్లోర్: పబ్లిక్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, రెస్టారెంట్, బ్యాంక్, ఏఐ కమాండ్ సెంటర్

ఫస్ట్ ఫ్లోర్: కాన్ఫరెన్స్ హాల్స్

రెండో ఫ్లోర్: సీఆర్‌డీఏ ప్రధానకార్యాలయం

మూడో ఫ్లోర్: అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) కార్యాలయం

నాల్గో ఫ్లోర్: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్(ఎంఏయూడీ) ప్రధాన కార్యాలయం

ఐదు, ఆరు ఫ్లోర్లు: సీఆర్డీఏ(ఏడీసీఎల్) కేటాయింపు

ఏడో ఫ్లోర్: మున్సిపల్ మంత్రి, ఏఎంయూడీ ప్రిన్సిపల్ సెక్రటరి చాంబర్లు

ఇతర శాఖలకు..

ప్రధాన భవనానికి పక్కనే ఎనిమిది ఎకరాల్లో పార్కింగ్ సహా టిడ్కో, ఏపీయూఎఫ్ఐడీసీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, రెరా అప్పిలేట్ అథారిటీ, గ్రీనింగ్ కార్పొరేషన్, డీటీసీపీ(టౌన్ ప్లానింగ్), రెరా, మెప్మా కార్యాలయాల కోసం మరో నాలుగు భవనాలను నిర్మించారు.

రైతులందరూ ఆహ్వానితులే: మంత్రి నారాయణ

సీఆర్డీఏ కార్యాలయ ప్రారంభోత్సవానికి రాజధాని రైతులందరూ ఆహ్వానితులేనని మంత్రి నారాయణ తెలిపారు. సీఎం ఢిల్లీ పర్యటన ఉండటంతో బహిరంగ సమావేశం ఉండదన్నారు.


సంఘీబావం తెలియజేస్తున్న సంఘం నేతలు

సమష్టిగా ఉంటేనే బంజారాల సమస్యలు పరిష్కారం

● ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నేతలు

గుంటూరు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): సమష్టిగా ఉంటేనే బంజారావర్గం ప్రజలు సమస్యలు పరిష్కరించుకోవచ్చని, లేకుంటే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు వస్తాయని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొర్ర జగన్నాధరావు, జాతీయ కమిటీ నాయకులు పీఎల్ రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. విజయవాడ గవర్నర్‌పేటలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన మందిరంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సభ జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ చక్రి నాయక్, స్టేట్ జనరల్ సెక్రటరీ జటావత్ రాంబాబు మాట్లాడుతూ, బంజారా ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 15 లక్షలకు పైగా ఉన్నారన్నారు. చట్టసభల్లో వాణిని వినిపించేందుకు కనీసం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు లేవని వాపోయారు. చట్టసభల్లో తమకు అవకాశం కల్పించాలని కోరారు. తండాలలో బంజారా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం త్వరలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి విన్నవిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బీటీవీ నాయక్, బద్దే నాయక్, డాక్టర్ బాలాజీనాయక్, జటావత్ బాలాజీనాయక్, బానోత్ శ్రీనివాసనాయక్, లాల్యా నాయక్ పలువురు రాష్ట్ర, జిల్లాల నాయకులున్నారు.

వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు



ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలలపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదివారం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పీపీపీ విధానంలో కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలలలో నాణ్యమైన ఉచితవిద్య అందిస్తే వైసీపీకి అభ్యంతరం ఏమిటో అర్థంకావడం లేదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, దాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 వైద్య కళాశాలలకు అనుమతులు వచ్చినా వాటి నిర్మాణాన్ని ఐదేళ్లలో పూర్తిచేయలేకపోయారని, కొన్ని పునాదుల స్థాయిలోనే ఆగిపోయాయని చెప్పారు. ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల పూర్తిచేసుకున్న చంద్రబాబు, దేశంలో అతి ఎక్కువ సమయం సీఎంగా పనిచేసిన వ్యక్తులలో ప్రథముడిగా నిలిచారన్నారు. దూరదృష్టి, నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయం చంద్రబాబుదని, అలాంటి ముఖ్యమంత్రి వల్లే రాష్ట్రం అభివృద్ధి దిశలో కొనసాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

19న ఉమ్మడి జిల్లా సీనియర్ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు

పిడుగురాళ్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పురుషుల సీనియర్ సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలు ఈ నెల 19న పిడుగురాళ్లలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వంశీకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సామంతరెడ్డి, కోశాధికారి ఆవుల జనార్ధన్ తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు నవంబరు 8, 9వ తేదీలలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. ఈ పోటీలకు హాజరయ్యేవారు ఆధార్‌కార్డు జిరాక్స్, 3 పాస్‌ఫొటోలు తీసుకొనిరావాలని చెప్పారు. మరిన్ని వివరాలకు 9885395457, 9666723772 నంబర్లకు సంప్రదించాలన్నారు.

సాగర్‌లో 4 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల


4 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

విజయపురిసౌత్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్టు అధికారులు ఆదివారం 4 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, సాగర్ జలాశయ నీటిమట్టం 589.80 అడుగులు ఉంది. ఇది 311.44 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,040 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 8108 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,805 క్యూసెక్కులు, 4 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు మేర ఎత్తి 32,361 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లోగా 84,469 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 67,869 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలకు 82,485 క్యూసెక్కుల నీటి విడుదల

రెంటచింతల, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి 4 క్రస్ట్ గేట్లను ఎత్తి 74,232 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రెండు యూనిట్లలో విద్యుదుత్పత్తి అనంతరం టీఆర్సీ ద్వారా 8,253 క్యూసెక్కులు మొత్తంగా 82,485 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం,నాగరాజులు తెలిపారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.9866 ఎంయూల విద్యుత్ తయారైంది..ఎగువన వున్న సాగర్,ఎత్తిపోతల,హాలియా వాగుల నుంచి 65,121 క్యూసెక్కుల నీరొస్తుందన్నారు. రిజర్వాయర్‌లో పూర్తి స్థాయిలో 75.50 మీటర్ల మేర నీరుండగా ఇది 7.080 టీఎంసీలకు సమానమన్నారు. ఇప్పటి వరకు 43.560 ఎంయూల విద్యుత్ తయారైందని, 2026 మార్చి 31నాటికి 78 ఎంయూలు లక్ష్యంగా నిర్ణయించారని పేర్కొన్నారు.

ఫైర్ ఎన్‌వోసీల ప్రక్రియ పారదర్శకంగా చేయాలి

● అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ


సమావేశంలో పాల్గొన్న అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ

గుంటూరు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): వివిధ భవన సముదాయాలకు ఫైర్ ఎన్‌వోసీల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అగ్నిమాపకశాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పీవీ రమణ సూచించారు. ఆదివారం ఆయన గుంటూరులో జోనల్ సమీక్ష నిర్వహించారు. సమీక్షకు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ, వివిధ శాఖలకు ఎన్‌వోసీలు జారీ చేయడంలో పారదర్శకంగా, నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు. ఫైర్ ఎన్‌వోసీ క్లియరెన్స్ కాలపరిమితిని తగ్గించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద ఫైర్ స్టేషన్ బిల్డింగ్ వర్క్స్ నిర్మాణాన్ని అన్ని జిల్లాల అధికారులు పర్యవేక్షించాలని, పనుల పురోగతికి నిర్ణీత గడువులోపు సమీక్షించి బడ్జెట్ క్లియరెన్స్ కోసం ప్రధానాధికారికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో అడిషనల్ డైరెక్టర్ సౌత్ జ్ఞాన సుందరం, రీజనల్ ఫైర్ ఆఫీసర్ జిలానీ పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	123, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంభకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) మెస్సర్స్ భవనం స్పిన్నింగ్ మిల్స్ (ప్రై) లిమిటెడ్, డి.నం.4-5-29/143, 2/2, విద్యా నగర్, ఎస్‌బిఐ ఆఫీసర్ కాలనీ, గుంటూరు-522007 మరియు మెస్సర్స్ భవనం స్పిన్నింగ్ మిల్స్ (ప్రై) లిమిటెడ్, భీమినేని వారి పాలెం, సిరిపురం రోడ్, గుంటూరు జిల్లా-522438, నం.2) శ్రీ భవనం వెంకటప్ప రెడ్డి, తండ్రి కొండా రెడ్డి, ఫ్లాట్ నం.4ఎ, టెంపుల్ టవర్ అపార్ట్‌మెంట్, 5వ లైన్, గుంటూరు-522006 మరియు శ్రీ భవనం వెంకటప్ప రెడ్డి, తండ్రి కొండా రెడ్డి, డి.నం.1-1-773, 2/2, విద్యా నగర్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ, రింగ్ రోడ్, గుంటూరు-522007, నం.3) శ్రీమతి భవనం బుల్లమ్మ, భర్త కొండా రెడ్డి, డి.నం.1-1-773, 2/2, విద్యా నగర్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ, రింగ్ రోడ్, గుంటూరు-522007 మరియు శ్రీమతి భవనం బుల్లమ్మ, భర్త కొండా రెడ్డి, డి.నం.1-2, నల్లపాడు, గుంటూరు-522005, నం.4) శ్రీమతి భవనం శివ కుమారి, భర్త భవనం వెంకటప్ప రెడ్డి, డి.నం.1-1-773, 2/2, విద్యా నగర్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ, రింగ్ రోడ్, గుంటూరు-522007 మరియు శ్రీమతి భవనం శివ కుమారి, భర్త భవనం వెంకటప్ప రెడ్డి, ఫ్లాట్ నం.4ఎ, టెంపుల్ టవర్ అపార్ట్‌మెంట్, 5వ లైన్, గుంటూరు-522006, నం.5) శ్రీ భవనం కొండా రెడ్డి, తండ్రి వెంకట రెడ్డి, డి.నం.1-1-773, 2/2, విద్యా నగర్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ, రింగ్ రోడ్, గుంటూరు-522007, మరియు శ్రీ భవనం కొండా రెడ్డి, తండ్రి వెంకట రెడ్డి, డి.నం.1-2, నల్లపాడు, గుంటూరు-522005, నం.6) శ్రీమతి భవనం ఆదిలక్ష్మి, భర్త రామకోటి రెడ్డి డి.నం. 1-1- 773, ఇంటి నం.27, 2/2, విద్యా నగర్, ఎస్‌బిఐ ఆఫీసర్ కాలనీ, రింగ్ రోడ్, గుంటూరు -522005 వారి నుండి 21-05-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 20-05-2025 నాటికి రూ.63,36,13,319/- (రూపాయలు అరవై మూడు కోట్ల ముప్పై ఆరు లక్షల పదమూడు వేల మూడు వందల పందొమ్మిది మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్ - ఎ : (మెస్సర్స్ భవనం స్పిన్నింగ్ మిల్స్ (ప్రై) లిమిటెడ్‌కు చెందిన ఆస్తి)

ఐటమ్ నం.1: గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం ఉపజిల్లా, వేమవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, అస్సెస్‌మెంట్ నం.525, 526, వేమవరం గ్రామ డి.నం.33,35/1, విస్తీర్ణం ఎ.11.37 సెంట్లు (లేదా) 55030.80 చ.గజాల విస్తీర్ణం వద్ద భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భూమి & భవనం (స్పిన్నింగ్‌మిల్ యూనిట్, గోడౌన్‌లు, మిషనరీ హాల్, స్టాఫ్ క్వార్టర్లు & ఇతరులు) యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: పోట్లపల్లి కృష్ణారెడ్డి & ఇతరుల నుండి విక్రేత ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి, దక్షిణం : పోట్లపల్లి కోటిరెడ్డి & ఇతరుల నుండి విక్రేత ద్వారా కొనుగోలు చేసిన ఆస్తి, పశ్చిమం:బాతుల అంజిరెడ్డి & ఇతరుల భూమి, ఉత్తరం: ఎస్ఎస్‌పి బోదే కాలువ & ఇతరములు.

ఐటమ్ నం.2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం ఉపజిల్లా, వేమవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, వేమవరం గ్రామ డి.నం.33,44,45/డి వద్ద 1271 చ.గజాల విస్తీర్ణం వద్ద భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భవనం ఐటం నం.1 అస్తికి చేరుకొను మార్గం/ భూమి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: పంచాయతీ రోడ్, దక్షిణం: పంచాయతీరోడ్, పశ్చిమం:చేజెటి రామిరెడ్డి భూమి, ఉత్తరం: ఐటం నం.1 అస్తి. మిషనరీల మినహా.

రిజర్వు ధర: రూ. 20,00,00,000/-
(రూపాయలు ఇరవై కోట్లు మాత్రమే)

షెడ్యూల్ - బి : (మెస్సర్స్ భవనం స్పిన్నింగ్ మిల్స్ (ప్రై) లిమిటెడ్‌కు చెందిన అస్తి)

(ఎ) గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, వెలవర్తిపాడు గ్రామం, వెలవర్తిపాడు గ్రామ పంచాయతీ పరిధులలో గల డి.నం.లు:211/2బి/2ఎ1 మరియు 2ఎ3 వద్ద ఎ.1.00 విస్తీర్ణం పై భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భూమి & భవనం యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: పాటిబండ్ల శ్రీనివాసరావు భూమి, దక్షిణం: పాటిబండ్ల కోటేశ్వరరావు భూమి, పశ్చిమం: సిరిపురం రోడ్, ఉత్తరం: భవనం కొండారెడ్డి భూమి.

(బి) గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, వెలవర్తిపాడు గ్రామం, వెలవర్తిపాడు గ్రామ పంచాయతీ పరిధులలో గల డి.నం.211/2ఎ/2ఎ1బి, 211/2సి/2డి, డి.నం.లు :210/2బి/1బి మరియు 210/2బి/3సి2 వద్ద భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భూమి & భవనం యావత్తు. **కొలతలు:** ఎ.0.60 సెంట్ల విస్తీర్ణ భూమి **సరిహద్దులు:** తూర్పు: P.W.D. [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 24,00,00,000/-
(రూపాయలు ఇరవై నాలుగు కోట్లు మాత్రమే) [illegible]

షెడ్యూల్ - సి : (శ్రీ భవనం కొండారెడ్డి, తండ్రి వెంకటరెడ్డికు చెందిన అస్తి)

(ఎ) గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామ పంచాయతీ పరిధులలో డి.నం.1-1 వద్ద భూమి విస్తీర్ణం 376 చ.గజాల పై భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భూమి & భవనం యావత్తు. **సరిహద్దులు (డి.నం.418):** తూర్పు: దుగ్గెంపుడి సీతారామిరెడ్డి వగైరాల స్థలం. దక్షిణం:దుగ్గెంపుడి సీతారామిరెడ్డి వగైరాల స్థలం. పశ్చిమం: దుగ్గెంపుడి సీతారామిరెడ్డి గోడ కొంత విస్తీర్ణం మరియు చల్లా రామిరెడ్డి గోడ కొంత విస్తీర్ణం, ఉత్తరం: పంట కాలువ.

(బి) గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామ పంచాయతీ పరిధులలో డి.నం.1-1 వద్ద భూమి విస్తీర్ణం 24 చ.గజాల పై భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భూమి & భవనం యావత్తు. **సరిహద్దులు (డి.నం.418):** తూర్పు: దుగ్గెంపుడి సీతారామిరెడ్డి వగైరాల స్థలం. దక్షిణం: పంచాయతీ బజార్, పశ్చిమం: ప్రహరి గోడ ఉత్తరం: ఐటం నం.1 అస్తి.

(సి) గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామ పంచాయతీ పరిధులలో డి.నం.1-1 వద్ద భూమి విస్తీర్ణం 76½ చ.గజాల పై భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భూమి & భవనం యావత్తు. **సరిహద్దులు (డి.నం.418):** తూర్పు: గంటా వెంకట సుబ్బారెడ్డికు అమ్మిన స్థలం.దక్షిణం: మొదల కొండా అంకిరెడ్డి మరియు భవనం కొండారెడ్డికు అమ్మిన స్థలం, పశ్చిమం: భవనం కొండారెడ్డి స్థలం. ఉత్తరం:కాలువ.

(డి) గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామ పంచాయతీ పరిధులలో డి.నం.1-1 వద్ద భూమి విస్తీర్ణం 67 2/3 చ.గజాల పై భవిష్యత్తులో దానిపై నిర్మించబోయేవి మరియు ప్రస్తుతమున్న భూమి & భవనం యావత్తు. **సరిహద్దులు (డి.నం.418):** తూర్పు: కాలువ మరియు బజార్ దక్షిణం: గంటా వెంకటసుబ్బారెడ్డికి అమ్మిన స్థలం.పశ్చిమం: ఐటం నం.1 స్థలం. ఉత్తరం:కాలువ.

(ఇ) గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామ పంచాయతీ పరిధులలో డి.నం.1-1 వద్ద భూమి విస్తీర్ణం 251 చ.గజాల పై భవిష్యత్తులో దానిపై నిర్మించబోవు మరియు ప్రస్తుతమున్న భూమి మరియు భవనము యావత్తు. **సరిహద్దులు (డి.నం.418):** తూర్పు: ముదెల అంకిరెడ్డి స్థలం. దక్షిణం: పంచాయతీ బజార్, పశ్చిమం: భవనం కొండారెడ్డి స్థలం, ఉత్తరం: భవనం కొండారెడ్డి స్థలం.

రిజర్వు ధర: రూ. 2,32,00,000/-
(రూపాయలు రెండు కోట్ల ముప్పై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూల్ - డి : (శ్రీ భవనం కొండారెడ్డి తండ్రి వెంకటరెడ్డికి చెందిన అస్తి)

ఎ) గుంటూరు, విద్యానగర్ 2/2, ఎస్బీఐ ఆఫీసర్స్ కాలనీ వద్ద గల అసెస్‌మెంట్ నం.5845, డోర్ నం.4-5-29/143 వద్ద ఇప్పుడు ఉన్న భూమి మరియు భవనం మరియు భవిష్యత్‌లో దానిపై నిర్మించబోయే నిర్మాణాల అస్తి యావత్తు. విస్తీర్ణం 240 చ.గజాలు స్థలం మరియు నిర్మించబడిన డాబా ఇల్లు. **సరిహద్దులు:** (డి.నం.18/ఎ) తూర్పు: ఉమ్మడి గోడ, దక్షిణం: రోడ్, పశ్చిమం : నాగిరెడ్డి ప్రహరీగోడ (ఫ్లాట్ నం.28), ఉత్తరం: కె.సాంబశివరావు ఇల్లు (ఫ్లాట్ నం.20).

బి) గుంటూరు, విద్యానగర్ 2/2, ఎస్బీఐ ఆఫీసర్స్ కాలనీ వద్ద గల అసెస్‌మెంట్ నం.5845, డోర్ నం.4-5-29-143 వద్ద ఇప్పుడు ఉన్న భూమి మరియు భవనం మరియు భవిష్యత్‌లో దానిపై నిర్మించబోయే నిర్మాణాల అస్తి యావత్తు. విస్తీర్ణం 240 చ.గజాలు స్థలం మరియు నిర్మించబడిన డాబా ఇల్లు. **సరిహద్దులు:** (డి.నం.18/ఎ) తూర్పు: తోట రత్తయ్య ప్రహరీ గోడ (ఫ్లాట్ నం.26), దక్షిణం: రోడ్, పశ్చిమం :ఉమ్మడి గోడ, ఉత్తరం: కూరగల్లు సాంబశివరావు ప్రహరీగోడ (ఫ్లాట్ నం.20).

రిజర్వు ధర: రూ. 5,80,00,000/-
(రూపాయలు ఐదు కోట్ల ఎనభై లక్షలు మాత్రమే)

షెడ్యూల్ - ఇ : (శ్రీ భవనం కొండారెడ్డి తండ్రి వెంకట రెడ్డికి చెందిన అస్తి)

ఎ) గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పోట్లపాడు గ్రామం, జంగంగుంట్లపాలెం గ్రామపంచాయతీ పరిధులలోని, డి.నం. 75/2సి వద్ద ఇప్పుడు ఉన్న భూమి మరియు భవనం మరియు భవిష్యత్‌లో దానిపై నిర్మించబోయే నిర్మాణాల అస్తి యావత్తు. విస్తీర్ణం ఎ.1.27 సెంట్లు గల భూమి. **సరిహద్దులు:** తూర్పు: సిరిపురంకు వెళ్లే రోడ్. దక్షిణం: డి.నం.101/4సి కలిగిన భూమి, పశ్చిమం:పి.డబ్ల్యూ.డి. కెనాల్, ఉత్తరం: ఈదర మహాలక్ష్మికి చెందిన భూమి.

బి) గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పోట్లపాడు గ్రామం, జంగంగుంట్లపాలెం గ్రామపంచాయతీ పరిధులలోని, డి.నం. 101/4సి వద్ద ఇప్పుడు ఉన్న భూమి మరియు భవనం మరియు భవిష్యత్‌లో దానిపై నిర్మించబోయే నిర్మాణాల అస్తి యావత్తు. విస్తీర్ణం ఎ.1.05 సెంట్లు గల భూమి **సరిహద్దులు:** తూర్పు: సిరిపురంకు వెళ్లే రోడ్. దక్షిణం: కొత్త వెంకటరామయ్య భూమి వగైరా, పశ్చిమం: పి.డబ్ల్యూ.డి. కెనాల్, ఉత్తరం: డి.నం.75/2సి కలిగిన భూమి.

రిజర్వు ధర: రూ. 8,09,00,000/-
(రూపాయలు ఎనిమిది కోట్ల తొమ్మిది లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ :	ప్రదేశం
06-11-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు - [illegible]

[illegible]

తేది: 10.10.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం, [illegible] - 612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం. 0435-2402322, ఫ్యాక్స్: 0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com

నేడు సర్పంచ్, ఉప సర్పంచులకు శిక్షణ

మాచవరం, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచ్, ఉపసర్పంచులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఎంపీడీవో విష్ణు చిరంజీవి సోమవారం తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే కార్యక్రమంపై జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులను, ఉపసర్పంచులను తీసుకురావాలని చెప్పారు.

22న ఎంపీపీపై అవిశ్వాస తీర్మాన సమావేశం

● ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

కారంపూడి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎంపీపీ మేకల శారదపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఈనెల 22వ తేదీన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ మేరకు సమావేశానికి హాజరుకావాలని ఎంపీటీసీలకు నోటీసులు పంపినట్లు చెప్పారు. గురజాల ఆర్డీవో ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

సామాజిక బాధ్యతపై అవగాహన

పిడుగురాళ్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఐడీఎల్ యూత్ మూమెంట్ (ఐవైఎం) ఆధ్వర్యంలో యువకుల్లో నైతిక, సామాజిక బాధ్యత పెంపొందించే కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఉస్మాన్ మేస్త్రి తెలిపారు. ప్రస్తుత ఆధునిక యుగంలో యువకులు అనేక వ్యసనాలకు బానిసలుగా మారి కర్తవ్యాన్ని మర్చిపోతున్న తరుణంలో వారిలో నైతిక విలువలు, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఐవైఎం కృషి చేస్తుందన్నారు. ఆదివారం పిడుగురాళ్ల పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ హఫీజ్, మహబూబ్, అబ్దుల్ కరీం, అబ్దుల్ లతీఫ్, ఫిరోజ్, జోస్‌పీరా, సయ్యద్ కరిముల్లా, ఎండీ అలీం, సిద్దిక్, మౌలాలి, నాగుల్, ఆరిఫ్, మహేష్, మునీర్, బ్లడ్ బ్యాంకు మేనేజర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

● ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు

దుర్గి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యాన నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద ఈనెల 13న నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడిని దళితుల పై దాడిగా భావిస్తూ నల్లజెండాలతో నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు. ఎమ్మార్పీఎస్ నేతలు, ప్రజలు మహాధర్నాకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు


గొడుగు బ్రహ్మయ్య (ఫైల్‌ఫొటో)

మాచర్ల రూరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యంపై మాచర్ల రూరల్ పోలీస్‌స్టేషన్లో శనివారం కేసు నమోదైంది. మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన గొడుగు బ్రహ్మయ్య వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 7వ తేదీన ఇంటి నుంచి మాచర్ల పట్టణానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లలేదు. కుటుంబసభ్యులు బంధువుల వద్ద ఆరా తీసినప్పటికీ ఫలితం లేదు. దీంతో భార్య అమరమ్మ రూరల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఐ నాయకుడు అన్నం లక్ష్మయ్య మృతి


అన్నం లక్ష్మయ్య (ఫైల్‌ఫొటో)

దాచేపల్లి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి) : దాచేపల్లికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు అన్నం లక్ష్మయ్య (65) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. పల్నాడు ప్రాంతంలో పలు ప్రజా సమస్యలపై ఆయన పోరాటం చేశాడు. స్థానిక సిమెంట్ కర్మాగారంలో పని చేశాడు. సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు అన్నం లక్ష్మయ్య మృతికి సంతాపాన్ని తెలిపారు.

విశ్రాంత ఏఎస్ఐ విక్టర్ శ్యాముల్‌బాబు మృతి

కారంపూడి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఏఎస్ఐ విక్టర్ శ్యాముల్ బాబు శనివారం మృతి చెందాడు. శ్యాముల్ బాబు దుర్గి తదితర పోలీస్‌స్టేషన్లలో ఏఎస్ఐగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేశారు. అనారోగ్య కారణాలతో ఆయన మృతి చెందాడు. చింతపల్లికి చెందిన సూరె వెంకటేశ్వర్లు, రామారావు, రత్నశేఖర్ తదితరులు శ్యాముల్‌బాబు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు

పులిచింతల సమాచారం

అచ్చంపేట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 43.59 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 82,531 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మూడు గేట్ల ద్వారా 65,438 క్యూసెక్కులు, మొత్తం 82, 438 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

ప్రజలను వణికిస్తున్న వానరసైన్యం

● గుంపులుగా సంచరిస్తున్న కోతులు
● భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరు
● పట్టించుకోని పురపాలకసంఘ అధికారులు


ఇంటి గేటు ముందు గుంపుగా వానరులు


వార్డులో గుంపుగా సంచరిస్తున్న వానరసైన్యం

మాచర్ల రూరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పుర ప్రజలను వానరసైన్యం వణికిస్తోంది. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు కోతులు వార్డుల్లో గుంపులుగా సంచరిస్తున్నారు. గృహాల గేట్లు ముందు కాపు కాస్తూ ప్రజలను బయటకు రాకుండా చేస్తున్నాయి. స్కూల్‌కు వెళ్లే చిన్నారులపై, ఇంటికి తినుబండారాలు తీసుకెళ్తున్న వ్యక్తులపై ఎగబడుతూ బెంబేలెత్తిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఒంటరిగా, ఒకరిద్దరుగా వస్తున్న పాదచారులపై ఎగబడుతూ హడలెత్తిస్తున్నాయి. వీధుల్లోకి వానరసైన్యం వచ్చిందంటే అవి పక్కవీధిలోకి వెళ్లే వరకు పురప్రజలు ఉన్నచోటనే నిలబడాల్సిందే. గృహాల మేడలపైకి ఎక్కి ఇంట్లోకి జొరపడుతుండడంతో గృహిణులు ఆందోళన చెందుతున్నారు. ఇంటి నుంచి కాలు బయటపెట్టాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఉద్యోగ, వృత్తి రీత్యా ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణంలోని ప్రతి వార్డులోనూ ఇదే దుస్థితి నెలకొంది. పురపాలక సంఘ అధికారులకు ఎన్నిమార్లు విన్నవించుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు.

భారీ వాహనాలతో రహదారులు ధ్వంసం


పెదమద్దూరు సమీపంలో రహదారి పై గుంతలు పడినప్పటికి ఇసుక లోడుతో వస్తున్న లారీ


పెదమద్దూరు వాగు వద్ద ఏర్పడిన భారీ గుంత

అమరావతి, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుంతలు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టారు. అమరావతి విజయవాడ మార్గంలో బోరుపాలెం వైపు నుంచి వస్తున్న ఇసుక లారీలు సుమారు 50 టన్నుల బరువుతో ఇసుకలోడు చేసుకుని అమరావతి వైపు రాకపోకలు నిర్వహించడంతో పెదమద్దూరు నుంచి అమరావతి వరకు రహదారి దెబ్బతిని భారీ గుంతలు పడ్డాయి. అంతేగాక పెదమద్దూరు వాగుపై ఉన్న లోలెవల్ చప్టా వరద నీటి ప్రవాహంతో కొంత మేర దెబ్బతింది. దీనిపై రాకపోకలు నిర్వహించేందుకు ఆర్టీసీ వారు సాహసం చేయకపోవడంతో విజయవాడ నుంచి వచ్చే ప్రయాణికులు పెదమద్దూరు వరకు బస్సులో వచ్చి అక్కడ నుంచి ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. కానీ ఇసుక లారీలు మాత్రం చప్టాపై గుండానే తమ రాకపోకలు నిర్వహిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు చప్టా మరమ్మతులు నిర్వహించే వరకు భారీ వాహనాల రాకపోకలు నిలుపుదల చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ భారీ వాహనాల రాకపోకలతో అమరావతిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కూడా భారీ గుంతలు పడి వాహనాలకు నరకయాతన కల్గిస్తున్నాయి.

కుంకలగుంటలో ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ


పునఃప్రతిష్ఠించిన ఆంజనేయ స్వామి

నకరికల్లు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కుంకలగుంట గ్రామంలో బొడ్రాయి బజారులో ఉన్న శ్రీసీతారామ స్వామి దేవాలయంలో ఆదివారం ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. దేవాలయాన్ని ఆధునీకరించారు. తిరుపతి వేద పాఠశాలలో శిక్షణ పొందిన వేద పండితులు ఈ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బంధువులు, స్నేహితులు ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రతిష్ఠను పురస్కరించుకొని దేవాలయంలో విష్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తలు దివ్వెల కాశీ విశ్వేశ్వరరావు, అర్వపల్లి శ్రీనివాసరావు, ప్రసన్నాంజనేయులు, సుబ్బారావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని కంజర్ల రామ కృష్ణమాచార్యులు, శ్రీపతి అనంతాచార్యులు, పీ శ్రీమం తు, నరసింహాచార్యులు, ఆలయ అర్చక స్వామి కంజర్ల వేణుగోపాలాచార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి అమానుషం



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న పిల్లి రాజు

విజయపురిసౌత్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి అమానుషమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లి రాజు అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ సెంటర్లో స్థానిక మాలమహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యాన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిల్లి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేడ్కర్‌ను అవమానించేలా కుట్రలు జరుగుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు కోటేశ్వరరావు, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షుడు దాసి మల్లికార్జునరావు, పిల్లి రాజబాబు, సీహెచ్ శ్రీనివాసరావు, పత్తి రామచంద్రారావు, నరసింహమూర్తి, మీసాల వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు, పురుణం శ్రీను, రాఘవ, రామకృష్ణ, కట్టా రాజు తదితరులు పాల్గొన్నారు.


వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిదిబ్బలు


వరద ప్రవాహానికి అడ్డుగా నిలిచిన మట్టి దిబ్బలు

మాచర్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): దేవాలమ్మ చెరువు చేరుకునే వరద ప్రవాహానికి ఇటీవల నిర్మించిన బైపాస్ రోడ్డు విస్తరణ అడ్డుగా ఉంది. వరదనీరు చెరువులోకి చేరుకోకుండా రోడ్డు నిర్మాణ సమయంలో పోసిన మట్టికుప్పలు అలానే వదిలేశారు. దీంతో వరదనీరు చెరువుకు కాకుండా ఎగదట్టి వెనుక వైపు ఉన్న పొలాల్లో నిలిచి రైతులకు నష్టం చేకూర్చుతుంది. అధికారులు గుర్తించి బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టి దిబ్బలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పక్కనే వ్యర్థాలు.. వీధి కుక్కల హల్‌చల్

● రోడ్డు ప్రమాదాల పాలవుతున్న వాహనదారులు
● గాయాల పాలై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న తీరు


సచివాలయ సమీపంలో పడ వేసిన వ్యర్థాలు

బెల్లంకొండ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ మెయిన్ సెంటర్లో చికెన్ దుకాణాల యజమానులు వ్యర్థాలను సచివాలయ సమీపంలో పడవేయటంతో ఆ ప్రదేశంలో వీధి కుక్కలు హల్‌చల్ చేస్తున్నాయి. వచ్చే పోయే ద్విచక్ర వాహన దారులపై దాడికి ప్రయత్నిస్తున్నాయి. ప్రతి రోజు సాయంత్రం వేళల్లో చికెన్ దుకాణాల యజమానులు వ్యర్థాలు పడవేయటం వల్ల వీధి కుక్కలు గుంపులుగా అక్కడకు చేరి ప్రజలపై దాడి చేస్తున్నాయి. కాగా శుక్రవారం స్కూటీపై వస్తున్న టీచర్లపై ఈ వీధి కుక్కలు దాడి చేయటంతో ఒకరికి స్వల్ప గాయాలు కాగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు తరలించారు. ఈ వ్యర్థాల వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సచివాలయం, హెల్త్ సెంటర్ తదితర కేంద్రాలకు వచ్చే ఉద్యోగులు కూడా ఈ వ్యర్థాల వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సచివాలయ సమీపంలో వ్యర్థాలు వేస్తున్నప్పటికీ ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవటం లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులు ప్రతి రోజు ఈ రహదారి గుండానే ఇతర గ్రామాలకు వెళ్తున్నారు. అయినా పట్టించుకోవటం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

దుర్గి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడిగొప్పులలో ఉన్న నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చన, చండీ యాగం తదితర పూజాదికాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. దేవదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషునాయుడు, ఆలయ శాశ్వత ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వైభవంగా శ్రీదత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ఠ


దత్తాత్రేయ స్వామికి నిర్వహిస్తున్న పూజలు

కారంపూడి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒప్పిచర్ల గ్రామ శివారులోని నల్లమల అడవుల్లో స్వయంభుగా వెలిసిన శ్రీధనమల్లేశ్వరి స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం శ్రీదత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. అనంతరం ధనమల్లేశ్వర స్వామి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ గావించారు. వేద పండితులు ప్రత్యేక హోమాలు జరిపారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య ఆధ్వర్యాన ఈ ప్రతిష్ఠను జరిపారు. దత్తాత్రేయ పీఠం నిర్వాహకులు గణపతి సచ్చిదానందస్వామి ఆశీర్వచనాలతో వేద పండితుడు విశ్వనాథశాస్త్రి తదితరులకు సన్మానం జరిపారు.

దీపావళి మందుల దుకాణాల తనిఖీలు


దీపావళి మందుల దుకాణాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్

మాచర్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దీపావళి మందుల దుకాణాలను ఆదివారం తహసీల్దార్ కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. దీపావళి మందులు విక్రయిస్తున్న నాలుగు దుకాణాలను తనిఖీ చేసి లైసెన్సులను పరిశీలించారు. అనధికారికంగా దీపావళి మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని దుకాణాల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పచ్చిపాల ప్రభాకరావు, వీఆర్వో ఆరుమూల నాగేశ్వరరావు, వీఆర్ఏ మారపాకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా అంతర్గత రహదారి


అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారి

మాచర్ల రూరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంభంపాడు ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వర్షం పడితే రహదారుల్లో వర్షపునీరు నిలిచిపోయి నడిచేందుకు కూడా వీల్లేకుండా ఉన్నాయి. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో నీళ్లు పోయే మార్గం లేక నిలిచిపోతున్నాయి. దీంతో దోమలు విజృంభిస్తుండడంతో కాలనీ వాసులు వ్యాధుల బారిన పడుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు రహదారుల్లో నడిచే పరిస్థితి లేక అవస్థలు పడుతున్నారు.

ఇందిరమ్మ కాలనీలో అధ్వానంగా డ్రెయినేజీ


కాలనీని అభివృద్ధి చేయాలని వేడుకుంటున్న స్థానికులు

దుర్గి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని ఇందిరమ్మ కాలనీవాసులు దుర్భరమైన జీవనం సాగిస్తున్నారు. కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో మురుగునీరు పారుదల లేక కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు. కాలనీ ఏర్పడి 18 ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోలేదు. సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్నారు. కాలనీ అభివృద్ధికి పాలకులు, అధికారులు కృషి చేయాలని కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

విజేతలకు బహుమతుల అందజేత


విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎలినేడి రామస్వామి

సత్తెనపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుగాలీకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి నరేష్ మెమోరియల్ ఫుట్‌బాల్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతి నరేష్ ఫుట్‌బాల్ క్లబ్, ద్వితీయ బహుమతి విజయవాడ జ్యూస్ ఫుట్‌బాల్ జట్టు, తృతీయ బహుమతి మధు ఫుట్‌బాల్ క్లబ్ గెలుచుకున్నాయి. విజేతలకు ఫుట్ బాల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన పోటీల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. విజేతలకు సర్టిఫికెట్లతో పాటు జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వర రావు, సచితానందరెడ్డి, ప్రవీణ్, మాబూ సుభానీ, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

అండర్- 14, 17లకు సెయింట్ జాన్స్ విద్యార్థులు


అండర్ - 14, 17లకు ఎంపికైన విద్యార్థులు


కారంపూడి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): గురజాల డివిజన్ స్థాయిలో ఈ నెల 17, 18 తేదీల్లో జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలకు స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 18 మంది అండర్ - 14, 17లకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బినోమ తెలిపారు. ఆదివారం పాఠశాలల్లో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఫాదర్ మర్రి అనిల్‌కుమార్, నేనావత్ శివకృష్ణనాయక్, నందిని తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో గృహోపకరణాల ధరల తగ్గింపు


పాటిబండ్లలో జీఎస్టీ పై అవగాహన కల్పిస్తున్న టీడీపీ శ్రేణులు

పెదకూరపాడు, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0తో నిత్యావసర వస్తువులు, గృహోపకరణాల ధరలు తగ్గాయని తెలుగురైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు అన్నారు. మండలంలోని పాటిబండ్ల, పెదకూరపాడు, ముస్సాపురం గ్రామాల్లో ఆదివారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్టీ తగ్గింపు అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చిందని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు అన్నా రు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామ గోపాలరావు, మండల టీడీపీ శ్రేణులు షేక్ ముంతాజ్, పాటిబండ్ల రత్తయ్య, ఏరువ బాలిరెడ్డి, షేక్ మాబూ, ఏటుకూరి అరవింద్, షేక్ అజ్మల్లా, కాసరబాద హనుమంతరావు, పాటిబండ్ల యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

నాగులగుడిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దీక్ష ప్రారంభం


ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి


పిడుగురాళ్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నాగులగుడి దేవాలయంలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మండల దీక్ష ఆదివారం ప్రారంభమైందని దేవాలయ ప్రధాన అర్చకుడు గుంటుపల్లి వెంకటేశ్వరశర్మ తెలిపారు. పట్టణ, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు సుబ్రహ్మణ్యస్వామి మాల ధరించినట్లు వెంకటేశ్వరశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు నాగసతీష్, సుబ్రహ్మణ్య ప్రసాదశర్మ, మల్లికార్జునశాస్త్రి, దేవాలయ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలు మిగిలి ఉంటే సమాచారం ఇవ్వండి

● జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్ళూరి సాంబశివరావు

పెదకూరపాడు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఫంక్షన్ ఏదైనా ఆహార పదార్థాలు మిగిలి ఉంటే సమాచారం ఇచ్చి భాగస్వాములు కావాలని జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్ళూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన మంచాల శ్రీకాంత్, మానస సూర్యకళ వివాహ ఫంక్షన్‌లో ఆదివారం భోజనం మిగిలిందని, వృథా చేయకుండా ఎవరికో ఒకరికి పెట్టాలని సత్తెనపల్లి ఎల్ఐసీ ఏజెంట్ల యూనియన్ అధ్యక్షుడు మంచాల రమేష్, జనచైతన్య సమితి ప్రతినిధులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. విషయాన్ని తెలుసుకున్న సంస్థ ప్రతినిధులు షేక్ లియాకత్ అలీ, సయ్యద్ ఖాదర్ బాషాలు హుస్సేన్ నగరంలో మిగిలిన ఆహారాన్ని తీసుకెళ్లి మండలంలోని 75 తాళ్ళూరు శాంతి కాలనీవాసులకు వడ్డించారు. ఈ సందర్భంగా జన చైతన్య సమితి ప్రతినిధి లియాకత్ అలీ మాట్లాడుతూ ఎక్కడ ఆహారం మిగిలి ఉన్నా మీ వంతు సమాచారాన్ని అందించాలని కోరారు.

15న అబ్దుల్ కలాం జయంతి


సమావేశంలో అబ్దుల్ కలాం సేవా సమితి సభ్యులు

మాచర్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీవీఎస్ గార్డెన్ ఫంక్షన్ హాలులో ఈనెల 15వ తేదీన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించనున్నట్లు అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు షేక్ పాషావలి తెలిపారు. ఆదివారం వీవీఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కలాం జయంతి కార్యక్రమానికి నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురజాల మున్సిపల్ చైర్మన్ బడేజాని, మద్రాసు తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి సంపత్‌కుమార్, విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ షేక్ అప్జల్, పది రూపాయల డాక్టర్ నూరి, ప్రముఖ కవి కరిముల్లా, విశ్వకవి గుర్రం జాషువా మనుమడు సుశీల్, సీనియర్ జర్నలిస్టు ఆడెపు ప్రభ, దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హాజరవుతారన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

గుంటూరు చానల్‌లో ఈతకు దిగిన వ్యక్తి మృతి

పెదకాకాని, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరు చానల్‌లో ఈతకొట్టేందుకు దిగిన వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం వెలుగుచూసింది. స్థానికుల కథనం ప్రకారం పల్నాడు జిల్లా యడ్లపాడు మండలానికి చెందిన శ్రీనివాసరావు (35) దుగ్గిరాల మండలం కంఠంరాజుకొండూరులోని మహంకాళి అమ్మవారి దేవస్థానానికి వచ్చాడు. అక్కడి నుంచి తిరిగి స్వగ్రామం బయలుదేరి మార్గమధ్యంలో నంబూరులోని గుంటూరు చానల్‌లో ఈత కొట్టేందుకు దిగాడు. చానల్‌లో నీటమునిగి మృత్యువాత పడ్డాడు. స్థానికుల సహకారంతో మృతదేహాన్ని వెలికితీసి యడ్లపాడు మండలంలోని వారి స్వగ్రామానికి తరలించారు.

యువత కోసం నారా లోకేశ్ చర్యలు హర్షణీయం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

నరసరావుపేట టౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఐటీ, పరిశ్రమ, విద్యారంగాలలో విస్తృత అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టడం హర్షణీయమని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం పెట్టుబడులు పరంగా, ఉద్యోగావకాశాల పరంగా వెనుకబడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయన్నారు. నారా లోకేశ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ తిరిగి పెట్టుబడుల కేంద్రంగా నిలవబోతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత సాధికారత, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యావంతుడైన నారా లోకేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను తెచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

నూజెండ్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చింతల చెరువు సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ మార్గంలో వెళ్తున్న వాహనదారులు రోడ్డు పక్కన ఒక వ్యక్తి పడి ఉండటంతో గమనించి 108 అత్యవసర వాహనం ద్వారా వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడి వివరాలు కూడా తెలియాల్సి ఉంది.

మొదటి పట్టణ సీఐగా ఫిరోజ్ బాధ్యతల స్వీకారం



నరసరావుపేట లీగల్, అక్టోబరు 12, (ఆంధ్రజ్యోతి): మొదటి పట్టణ సీఐగా షేక్ తెరిసా ఫిరోజ్ ఆదివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మొదటి పట్టణ సీఐగా సేవలందించిన ఎంవీ చరణ్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు. ఇప్పటివరకు ఫిరోజ్ కోస్టల్ రీజియన్ ఐజీ కార్యాలయంలో సేవలందించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మొదటి పట్టణ సీఐ ఎంవీ చరణ్ పాటు మరో ఎస్ఐ వైసీపీకి చెందిన ప్రస్తుత సత్తెనపల్లి ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డితో ఓ వైసీపీ కార్యకర్త జన్మదినోత్సవంలో పాల్గొన్న ఫొటో బయటపడడంతో పాటు మరికొన్ని ఆరోపణలతో సీఐ బదిలీ జరిగినట్లు సమాచారం.

నవంబరు 7న రెడ్డి కార్తీక వనసమారాధన

వినుకొండ టౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి వినుకొండ ఆధ్వర్యంలో నవంబరు 7న కార్తిక మాసంలో కార్తీక వన సమారాధన, ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల అందజేత కార్యక్రమం వెల్లటూరు రోడ్డులోని రెడ్డి సంఘం బిల్డింగ్‌లో జరుగుతుందని సమితి నాయకులు తెలిపారు. స్థానిక రెడ్డి సంఘం బిల్డింగ్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లకు అర్హత ఉన్న విద్యార్థులు ఈ నెల 31 తారీఖు లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు గుడ్ షెపర్డ్ స్కూల్, గీతమ్స్ స్కూల్‌లో అందుబాటులో ఉంటాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా జమ్ముల రాధాకృష్ణ

నరసరావుపేట రూరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణానికి చెందిన జమ్ముల రాధాకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డులోని రోటరీ క్లబ్ భవనంలో జమ్ముల రాధాకృష్ణను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మన్నేపల్లి శ్రీనివాసరావు, పి.వంశీకృష్ణ, చిన్ని లక్ష్మీవెంకటేశ్వరరావు, కేవీరావు, కె.రాజశేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామికి విశేష అభిషేకాలు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులోని అయ్యప్పస్వామి దేవస్థానంలో సుబ్రమణ్య షష్టి సందర్భంగా సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రమణ్యషష్టి సందర్భంగా నరసరావుపేట పట్టణంతో పాటు చుటుపక్కల గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి నిర్వహించిన ప్రత్యే పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

వినుకొండ టౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పుట్టా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

కారుమంచి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత



కారుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

● మూడేళ్లుగా ఫలితాలపై ప్రభావం

● సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రుల వేడుకోలు

కారుమంచి (శావల్యాపురం) అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల కొరతతో గత మూడేళ్ళుగా శావల్యాపురం మండలం కారుమంచి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సామర్థ్యాలు దిగజారిపోతున్నాయి. దీంతో పదో తరగతి విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించలేకపోతున్నారు. పాఠశాల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు బయాలజీ బోధించేందుకు ఉపాధ్యాయులు లేరు. ఫిజిక్స్ టీచర్‌ను ఇటీవల మతుకుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇన్‌చార్జిగా నియమించారు. గణితం బోధించే దివ్యాంగుడైన ఉపాధ్యాయుడికి 80శాతం పైగా వైకల్యం ఉండడంతో విద్యాబోధన కష్టతరంగా ఉంటోంది. గణిత ఉపాధ్యాయుడు లెక్కలు చెప్పేప్పుడు స్పష్టత లేకపోవడం, బ్లాక్‌బోర్డుపై విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయలేకపోతుండడంతో పాఠాలు సక్రమంగా అర్థం కావడం లేదంటూ విద్యార్థులు తల్లిదండ్రుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు నెలల వ్యవధిలో 10వ తరగతి విద్యార్థులకు కామన్ పరీక్షలు జరగనున్నాయని, ఇలాగైతే విద్యార్థులు మంచి ఫలితాలెలా సాధిస్తారని పలువురు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. గత మూడేళ్ళుగా కారుమంచి జడ్పీ పాఠశాల్లో విద్యార్థులకు ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇటీవల గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులును కలసి దివ్యాంగుడైన గణిత ఉపాధ్యాయుడిని విద్యాశాఖ కార్యాలయంలో నియమించాలని, ఇన్‌చార్జిగా నియమించిన ఫిజిక్స్ ఉపాధ్యాయుడిని పాఠశాలలోనే కొనసాగించాలని విన్నవించారు. ఆయన డీఈవోతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం గ్రామస్థులు డీఈవోని కలవగా సమస్యను విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి వారి ఆదేశాలతో తగిన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. కానీ డీఈవో చెప్పి 15రోజులు గడుస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని, విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అంతఃశాంతితోనే ప్రపంచశాంతి

బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సమ్మిట్‌లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): బాహ్య ప్రపంచంలో ఎంత పురోగతి సాధించినా ప్రతి ఒక్కరి అంతఃశాంతితోనే అసలైన శాంతి సాధ్యమని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. రాజస్థాన్ మౌంట్ అబూలోని బ్రహ్మకుమారీస్ సంస్థ ముఖ్య కేంద్ర కార్యాలయంలో ప్రపంచ ఐక్యత, విశ్వాసం అంశాలపై జరుగుతున్న 'యూనిటీ అండ్ ట్రస్ట్' గ్లోబల్ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ మనలో శాంతి ఉంటేనే కుటుంబానికి, సమాజానికి, ప్రపంచానికి అదే శాంతిని పంచగలుగుతాం అన్నారు. సాంకేతికత అద్భుత పురోగతి సాధించిన ఈ యుగంలో మనిషి విజ్ఞానపరంగా ఎంతో ఎదిగినా.. చాలామంది మనశ్శాంతిని కోల్పోతున్న విషయాన్ని గుర్తు చేశారు. మరీ ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలు, టీవీ మాధ్యమాలు, సోషల్ మీడియా ప్రశాంతతను చెదరగొడుతున్నాయని జీవీ అన్నారు. అలాంటి సమయంలో అంతఃశాంతి సాధించడం అత్యవసరం అని పేర్కొన్నారు. బ్రహ్మ కుమారీస్ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న రాజయోగ ధ్యానం ఆ శాంతిని పొందేందుకు అత్యుత్తమ మార్గమని తెలిపారు. 1990ల్లో శివబాబా ఆశీస్సులు లభించాయని, 15 ఏళ్ల క్రితం మౌంట్ అబూకి వచ్చి బ్రహ్మకుమారీస్ జ్ఞానాన్ని తెలుసుకున్నప్పటి నుంచి జీవితంలో గొప్ప మార్పు వచ్చిందని, సవాళ్లను చిరునవ్వుతో ఎదుర్కొనే ధైర్యం లభించిందని చెప్పారు. శివబాబా ఎప్పటికప్పుడు అందిస్తున్న సందేశం తన జీవితానికి మార్గదర్శకమన్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ సీనియర్ సభ్యులు, మృత్యుంజయ్ భాయ్ బృందం, అనేక మంది ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 127 మందికి వైద్య పరీక్షలు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, పక్కన డాక్టర్ కొల్లి కృష్ణ చైతన్య తదితరులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెద్దచెరువు తొమ్మిదో లైన్‌లోని బీసీ కమ్యూనిటీ హాల్‌లో కేజీఎఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ, నార్ల ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయింది. ఊపిరితిత్తులు శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ కొల్లి కృష్ణచైతన్య వైద్య సేవలు అందజేశారు. 127మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు అందజేశారు. ముందుగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి వాసిరెడ్డి రవి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అలవాలలో వైద్య శిబిరం




అలవాలలో వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

రొంపిచర్ల, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అలవాల గ్రామంలో కీర్తి శేషులు వెన్నా బాల కోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మండల మాజీ ఎంపీపీ వెన్నా బాల కోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి వెన్నా బాల కోటిరెడ్డి చేసిన సేవలు నిరుపమానమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యనమదల శివ ప్రదీప్, డాక్టర్ మన్నె గౌతమ్, డాక్టర్ శంకర్ మోటమర్రి వైద్య సేవలు అందించారు. సుమారు రెండు వందల మందికి ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పల్లెల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గాడిపర్తి సురేష్, ఇంటూరి ప్రసాదు, శాఖమూరి రామ్మూర్తి, ఎం.రామారావు, వి.వెంకట కిషోర్, వెన్నా రవీంద్రారెడ్డి, పొనుగోటి సాంబశివరావు, గరికపాటి తాతయ్య, బాషా, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి వెల్లటూరులో ఏపీ గ్రామీణ బ్యాంకు సేవలు

బొల్లాపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విలీనమవుతున్న గ్రామీణ బ్యాంకింగ్ సేవలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులను కలిపి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేశారు. ఈ నాలుగు బ్యాంకుల ద్వారా అందిస్తున్న సేవలను ఒకే ప్లాట్ ఫాంపైకి తీసుకువస్తుండటంతో మండలంలోని వెల్లటూరు గ్రామంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకుగా ఉన్న బ్యాంకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా మారింది. ఈ మేరకు శుక్రవారం నుంచి ఈ బ్యాంకుల ద్వారా నిర్వహించే సేవలు నిలిచిపోయాయి. సోమవారం నుంచి ఏటీఎం, మొబైల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ యూపీఐ వంటి అన్ని ఆన్‌లైన్ సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి.



విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

క్రీడాదుస్తులు పంపిణీ

వినుకొండ, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో పేద విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకోసం రోటరీ క్లబ్ సభ్యుల కృషి అభినందనీయమని లయోలా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ అవినాష్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక లయోలా హైస్కూల్ ఖో ఖో, వాలీ బాల్ టీమ్స్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సభ్యులు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి, షేక్ మస్తాన్ నాగేంద్రుడు (మాస్టర్) సహకారంతో క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యేరువ వేంకటనారాయణ, ఉపాధ్యక్షుడు పెనుగొండ శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ బాజీ, కోశాధికారి పొత్తూరి నవీన్ సుధాకర్, రోటరీ జోనల్ చైర్మన్ (ఎన్విరాన్మెంట్) ఆలా శ్రీనివాసరావు, క్లబ్ మాజీ అధ్యక్షుడు గుమ్మా శ్రీకాంతరెడ్డి లయోలా హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు బండారు కొండలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ జిగురు ప్రతాపసింహ శాస్త్రి

బొల్లాపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లటూరు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీజిగురు ప్రతాప సింహ శాస్త్రి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ చేసిన సేవా కార్యక్రమాలు, దేశ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్ పాత్ర గురించి వివరించారు. శతాబ్ది సందర్భంగా చేయబోయే పంచవర్తిన్ కార్యక్రమాల గురించి సమావేశంలో తెలియజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన అడకా లింగరాజు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రాముఖ్యం వాటి విలువల గురించి ప్రతి గ్రామంలో సంఘ్ శాఖలు ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ఎస్ విధానాలను అలవర్చు కోవాలన్నారు. కార్యక్రమంలో కజ్జాయం లక్ష్మీనారాయణ, గురివిశెట్టి, మండవ సత్యనారాయణ, గోనుగుంట్ల లక్ష్మీ రాజేష్ కుమార్, నల్లూరి సతీష్, మున్నలూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పేరుతో నగదు చెల్లించాలని ఫోన్లు

● అప్రమత్తంగా లేకుంటే ఖాతా ఖాళీ

ఈపూరు, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పోలీసులమని ఫోన్ చేసి మోసానికి పాల్పడుచున్న సంఘటనలు మండలంలో తరచూ జరుగుచున్నాయి. నెల రోజుల కితం ఈపూరులో ఎలక్ట్రికల్ షాపు యజమానికి ఏఎస్ఐ అని చెప్పి నగదు అవసరమని రూ.85వేలు ఫోన్‌పే చేయించుకున్నాడు. అదేవిధంగా రెండురోజులు క్రితం సిమెంట్ షాపు యజమానికి ఫోన్‌చేసి పోలీస్‌స్టేషన్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌ను మాట్లాడుతున్నానని, నా కూతురు ఆసుపత్రిలో ఉంది, నా ఫోన్ ద్వారా డబ్బులు పంపడానికి గూగుల్ పే పని చేయడంలేదు. అర్జెంట్‌గా రూ50వేలు మా అమ్మాయికి ఫోన్‌పే పంపితే నేను వచ్చి నీకు ఇస్తానన్నాడు. నాదగ్గర అంత నగదు లేదని, పొలంలో ఉన్నాని చెప్పి సిమెంట్ కొట్టు యజమాని ఫోన్ పెట్టేశాడు. హెడ్‌కానిస్టేబుల్ అని చెప్పుకుంటున్న అతను మరలా ఫోన్‌చేసి రూ.30వేలు పంపించు అనడంతో అనుమానం వచ్చిన వ్యాపారి ఈపూరు పోలీస్‌స్టేషన్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పగా స్టేషన్ సిబ్బంది అది సైబర్ నేరగాళ్ళ పని అని చెప్పారు. అనంతరం వ్యాపారికి వచ్చిన ఫోన్ నెంబరుకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ చేసి ఉంది. గతంలో కూడా ఈపూరు మండలంలో ఇదే తరహా మోసాలు జరిగాయి. సెల్‌పాయింట్‌లు, షాపుల వద్దకు వచ్చి ఫోన్‌పే రూ.50వేలు పంపుతారు. అవి ఇస్తే కమిషన్ ఇస్తానని అనటంతో అవతలి వ్యక్తి ఫోన్‌పే చేయగానే షాపు యజమాని కమిషన్ మినహాయించుకుని ఆ డబ్బులు ఇచ్చి పంపాడు. ఆ వెంటనే ఇంకో వ్యక్తి ఫోన్ చేసి మీకు పొరపాటున డబ్బులు పంపాను. తిరిగి నా డబ్బులు పంపండి అని అన్నాడు. ఈ వ్యక్తి నగదు పంపకపోవడంతో సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులకు ఫిర్యాదు చేసి అకౌంట్‌ను ఫ్రీజ్ చేయించారు. ఇలా సైబర్ నేరగాళ్లు ఏదో ఒక రూపంలో మోసాలకు పాల్పడుతూనే ఉన్నారు. సైబర్ నేరగాళ్ళ బారిన పడకుండా ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

గ్యాస్ వినియోగదారుల కుటుంబానికి బీమా

● ప్రచారం లేక కొరవడిన అవగాహన

బొల్లాపల్లి, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఒక్క రూపాయి చెల్లించకుండానే అనుకోని ప్రమాదం జరిగినప్పుడు గ్యాస్ వినియోగదారులు రూ.30లక్షల వరకు పరిహారం పొందవచ్చు. ఐతే జిల్లా పౌర సరఫరాల శాఖ గ్యాస్ కంపెనీల నిర్వాహకులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవటంతో పరిహారం పొందలేక ఎందరో బాధితులు నష్టపోతున్నారు. వంట గ్యాస్ ప్రతి ఇంట తప్పనిసరి అయింది. అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాలు జరిగితే ఆస్తి నష్టంతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. గ్యాస్ సిలిండర్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఆయిల్ కంపెనీలు తీసుకునే పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా బాధితులకు పరిహారం అందుతుంది. వినియోగదారులు గ్యాస్ బుక్ చేసుకున్నప్పుడు పబ్లిక్ లయబిలిటీ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఈ బీమా వర్తిస్తుంది.

పరిహారం పొందాలంటే...

ఈ పరిహారం పొందాలంటే గ్యాస్ సిలిండర్ ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సమీప పోలీసు స్టేషన్, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు సమాచారం అందించాలి. వారు వచ్చి విచారిస్తారు. సిలిండర్ పేలుడుతో ప్రమాదం సంభవించినట్టు నిర్ధారిస్తే సంబంధిత డిస్ట్రిబ్యూటర్ ఆయిల్ కంపెనీకి, బీమా సంస్థలకు విషయం తెలియజేస్తారు. పరిహారం పొందేందుకు మరణ ధృవీకరణ పత్రం, పోస్టుమార్టం నివేదిక, వైద్య బిల్లులు, రసీదులు ఇవ్వాల్సి ఉంటుంది.

సిలిండర్ ప్రమాదం సంభవించి ఆస్తి నష్టం జరిగితే రెండు లక్షల వరకు బీమా పొందవచ్చు. అలాగే గాయపడిన ఒక్కొక్క సభ్యుడికి రెండు లక్షల తక్షణసాయం కింద రూ.25వేలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆరు లక్షల పరిహారంగా వస్తుంది. ఇంటి కుటుంబం మొత్తానికి గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు బీమా వర్తిస్తుంది.



చిలకలూరిపేట టిడ్కో కాలనీలో తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

టిడ్కో కాలనీలో తాగునీటి ప్లాంట్ ప్రారంభం

చిలకలూరిపేట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చెరువు రోడ్డులో ఉన్న టిడ్కో గృహ సముదాయంలో ఓఎన్జీసీ సంస్థ సహకారంతో రూ.10 లక్షల వ్యయంతో అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో నెలకొల్పిన తాగునీటి ప్లాంటును నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ సుమారు 5,500 మంది నివాసముండే ఈ కాలనీ వాసులకు సురక్షితమైన తాగునీరు అందించడం కోసం ఓఎన్జీసీ, అసిస్ట్ సంస్థలు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయంలో త్వరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల, సచివాలయ భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్ అందుబాటులోకి రానున్నట్టు చెప్పారు. టిడ్కో గృహ సముదాయాల వద్ద అవసరమైన అన్ని మౌలికవసతులు కల్పించామని, కేటాయింపు పొందిన వారు గృహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లేకుంటే వాటిని అర్హులైన ఇతరులకు కేటాయిస్తామన్నారు. నివాసాల వద్ద పోలీసుల గస్తీ కూడా ఏర్పాటు చేశామన్నారు. టిడ్కో గృహ సముదాయం నుంచి యాటీ కూడలి వరకు త్వరలో ఆర్ అండ్ బీ రోడ్డు కూడా వేస్తున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో ఓఎన్జీసీ సంస్థ రాజమండ్రి జనరల్ మేనేజర్, సీఎస్ఆర్ హెడ్ రూనా మజుందార్, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్లు జే కృష్ణ హరీష్, ఎం విష్ణుప్రియ, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, నెల్లూరి సదాశివరావు, గట్టినేని విజయ్ సాయి పాల్గొన్నారు.



డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులను సత్కరించిన ప్రత్తిపాటి

నూతన ఉపాధ్యాయులకు ప్రత్తిపాటి సత్కారం

● రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలని పిలుపు

చిలకలూరిపేట, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విద్యాబోధనతో పాటు సమాజసేవలో కూడా భాగస్వాములై రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం కోరారు. చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో డీఎస్సీ ద్వారా ఎంపికైన 48మంది ఉపాధ్యాయులతో క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. వారందరికీ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్తిపాటి డీఎస్సీని అడ్డుకోవడానికి వైసీపీ వారు150 కోర్టు కేసులు వేసినప్పటికీ, మంత్రి లోకేశ్ సారథ్యంలో పోరాడి, వాటిని అధిగమించి 15,947 మంది డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించారన్నారు. మెగా డీఎస్సీకి ఎంపిక కాని వారు నిరుత్సాహపడకుండా, ప్రభుత్వం వచ్చేఏడాది జనవరిలో నిర్వహించే డీఎస్సీలో తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. నవంబరులో టెట్, జనవరిలో మరో డీఎస్సీ, అనంతరం ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్న మంత్రి లోకేశ్ ప్రకటనపై నిరుద్యోగ అభ్యర్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు.



నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

రాష్ట్ర పునఃనిర్మాణంలో

యువ ఇంజనీర్లు భాగస్వామ్యం కావాలి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర ప్రదేశ్ పునఃనిర్మాణంలో యువ ఇంజనీర్లు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని పాలపాడు రోడ్డులోని ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్‌లో పల్నాడు జిల్లా లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నం వేణుగోపాలరావు ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో ఎక్కడ వెంచర్‌వేసినా, ఎవరికి బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ కావాలన్నా పెద్దలకు చేతులు తడపాల్సిన పరిస్థితి ఉండేదని కాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ రంగంకు కూటమి ప్రభుత్వం అండగా ఉండటంతోపాటు వారికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. పల్నాడు జిల్లాలో ఇంజనీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఉన్నం వేణుగోపాలరావుకు, సెక్రటరీ షేక్ అబ్దుల్ కరీం, ట్రెజరర్ అక్షయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్తి రాంబాబు, రాష్ట్ర చైర్మన్ కుమారమంగళం, జనరల్ సెక్రటరీ మైనేని లక్ష్మణ్, మాజీ అధ్యక్షుడు చేవూరి శ్రీనివాసరావు, అడ్వైజర్ దాసరి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జైపాల్‌నాయుడు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బొందిలి శ్రీనివాస్‌సింగ్, టీడీపీ రాష్ట్ర నాయకుడు నల్లపాటి రామచంద్ర ప్రసాద్, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి రంగిశెట్టి రామకృష్ణ, వాసిరెడ్డి రవి, రాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దాతలు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని పులువుల వారి వీధిలో ఉన్న వీరాంజనేయ సహిత శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామి రాతి నిర్మాణానికి ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. సాతులూరి శివకుమార్, లక్ష్మి దంపతులు ఆలయం ముఖమండపంలో 14వ స్తంభానికి రూ.3,01,116లు అందజేశారు. అదేవిధంగా దొరెడ్లరామలింగస్వామి, రాజేశ్వరి దంపతులు రూ.1,00,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, గజవల్లి, మురళి, బత్తుల విష్ణు, రాచూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.